teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 117 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 9 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## న్యూఢిల్లీలో అంతర్జాతీయ సౌర కూటమి సదస్సు

**సౌరశక్తి వినియోగంపై దృష్టి**
**8వ అంతర్జాతీయ సౌర కూటమి అసెంబ్లీకి భారత్ ఆతిథ్యం**
**అక్టోబర్ 27 నుంచి సమావేశాలు**
**ప్రపంచానికి సౌరశక్తి పాఠాలు**

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): అక్టోబర్ 27 నుండి 30 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో 8వ అంతర్జాతీయ సౌర కూటమి అసెంబ్లీ సమావేశానికి భారతదేశం ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ కార్యక్రమం ప్రపంచ సమాజాన్ని ఒకచోట చేర్చి సహకారాన్ని మరింతగా పెంచి, ఉజ్వలమైన మరియు స్థిరమైన భవిష్యత్తు కోసం సౌరశక్తి స్వీకరణను వేగవంతం చేస్తుంది. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో ప్రసంగించిన

మిగతా 4 లో



## సచేత్ యాప్‌ను అందరూ డౌన్‌లోడ్ చేసుకోవాలి

కేంద్ర మంత్రి బండి సంజయ్

.. వివరాలు 2లో




## టి-ఫైబర్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు

- ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2025 లో ప్రశంసలు
- పైలట్ విలేజ్ డిజిటల్ విజయం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్
- జ్యోతిరాదిత్య సింధియా
- కేంద్ర మంత్రితో రౌండ్ టేబుల్ సమావేశం: పాల్గొన్న శ్రీధర్ బాబు

హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ టి-ఫైబర్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కింది. న్యూఢిల్లీలో జరుగుతున్న ఇండియా మొబైల్

మిగతా 2 లో




# స్థానిక ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

## దూకుడు పెంచిన ఎన్నికల సంఘం

- స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌కు లైన్ క్లియర్
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
- ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నాం: కలెక్టర్లు
- స్థానిక ఎన్నికలు యథాతథంగా: హైకోర్టు

స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌కు తెలంగాణ హైకోర్టు నుంచి అడ్డంకులు తొలగిపోవడంతో ఎన్నికల సంఘం దూకుడు పెంచింది. తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. నామినేషన్లు, శాంతి భద్రతలపై ఈసీ కీలక సూచనలు చేసింది. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్లు ఈసీకి వివరించారు.



## మొక్కజొన్న రైతుల కష్టాలు కనిపించడం లేదా..?

- తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి
- బీఆర్ఎస్ హరీశ్ రావు డిమాండ్



హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): మొక్కజొన్న రైతుల కష్టాలు కనిపించడం లేదా అని సీఎం రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. రైతు కష్టాలు పదేపదే మీకు గుర్తు చేయాలా అన్నారు. మొక్కజొన్న రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ వెంటనే మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని

మిగతా 2 లో

## ప్రైవేట్ కాలేజీల సమ్మె వాయిదా

- బకాయిలు చెల్లిస్తామని ప్రభుత్వం హామీ
- హామీ నెరవేర్చకపోతే ఈనెల 23 నుంచి బంద్

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ప్రైవేట్ కాలేజీల సమ్మెను వాయిదా వేస్తున్నట్లు తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య

మిగతా 2 లో






## శ్రమ శక్తి నీతి-2025 ముసాయిదా విడుదల

- కార్మికులకు ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత లక్ష్యంగా కొత్త పాలసీ
- అసంఘటిత కార్మికులకు సురక్షిత ఉద్యోగాలు
- కంపెనీల నియమాలు సులభతరం.. కేంద్రం కీలక నిర్ణయం

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): దేశంలోని ప్రతి కార్మికుడికి రక్షణ, ఉత్పాదకత, భాగస్వామ్యాన్ని కల్పించే లక్ష్యంతో కేంద్రం నేషనల్ ఎంప్లాయిమెంట్ పాలసీ తీసుకురావడంపై పని చేస్తోంది. ఈ మేరకు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ శ్రమ శక్తి నీతి-2025 పేరుతో నేషనల్ లేబర్ అండ్

మిగతా 2 లో

## అప్రమత్తమైన తెలంగాణ

తెలంగాణలో మరో రెండు కాఫ్ సిరప్‌ల విక్రయంపై నిషేధం



హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో 'కోల్డ్‌రిఫ్' కాఫ్ సిరప్ సేవించిన కారణంగా 11 మంది చిన్నారులు మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అప్రమత్తమైంది. కిడ్నీ వైఫల్యానికి కారణమయ్యే డైథిలిన్ గ్లైకాల్ కలుషితం

మిగతా 2 లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక ఆధారాలు లభ్యం

- సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం
- ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా
- ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా ఫొరెన్సిక్ నివేదికలో కీలకమైన ఆధారాలు లభించాయని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని

మిగతా 2 లో

## రైలు ప్రయాణికులకు శుభవార్త

**టికెట్ తేదీ మార్పుకు అవకాశం**

దీపావళి, ఛత్ పూజలకు 12 వేల స్పెషల్ రైళ్లు

జనవరి నుంచి రైలు టికెట్ తేదీ మార్పుకు అవకాశం




తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): ప్రయాణికులకు భారతీయ రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. బుక్ చేసుకున్న టికెట్ల ప్రయాణ తేదీని మార్చుకునేలా కీలక నిర్ణయం

మిగతా 2 లో



## బీసీ రిజర్వేషన్లపై రాజకీయ డ్రామా

**కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంటే బీసీని సీఎం చేయాలి: కేఏ పాల్**

హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బీసీలను ముఖ్యమంత్రిని చేయాలని

మిగతా 2 లో

## గ్రూప్-1 పరీక్ష రద్దు చేయాలని కవిత డిమాండ్

**నిరుద్యోగుల మద్దతుతో ధర్నా**



హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): గ్రూప్ నియామకాలు రద్దు చేసి, తిరిగి మళ్లీ పరీక్ష పెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్ పార్కు ముందు నిరుద్యోగులకు

మిగతా 2 లో

## సారీ చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్


**సద్దుమణిగిన వివాదం**



హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య చెలరేగిన వివాదం సద్దుమణిగింది. అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం క్షమాపణలు చెప్పారు. అడ్లూరి లక్ష్మణ్‌ను తాను ఏమి

మిగతా 2 లో

# స్థానిక ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్




తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌కు తెలంగాణ హైకోర్టు నుంచి అడ్డంకులు తొలగిపోవడంతో ఎన్నికల సంఘం దూకుడు పెంచింది. తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. నామినేషన్లు, శాంతి భద్రతలపై ఈసీ కీలక సూచనలు చేసింది. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్లు ఈసీకి వివరించారు. మరోవైపు తెలంగాణలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఈరోజు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈరోజు ఉదయం 10.30 గంటల నుంచి అధికారులు నామినేషన్లు స్వీకరించనున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈరోజు ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలుపుదల చేస్తూ స్టే ఇవ్వాలని పిటిషనర్ కోరారు. అయితే, పిటిషనర్ విజ్ఞప్తిని హైకోర్టు ధర్మాసనం పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో ఈరోజు నుంచి ఎన్నికల ప్రక్రియ యథావిధిగా కొనసాగనుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూలు ప్రకారం తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఆ తర్వాత సర్పంచి, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# రైలు ప్రయాణికులకు శుభవార్త

మొదటి పేజీ తరువాయి

తీసుకుంది. జనవరి నుంచి కొత్త విధానం అమల్లోకి రాబోతున్నట్లుగా రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఇక నుంచి ప్రయాణికులు ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో ప్రయాణికులు ప్రయాణ తేదీల్లో మార్పుల చేసుకొవచ్చు. అయితే, మార్చుకోవాల్సిన తేదీల్లో ఒకవేళ సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యమని, ఆ వ్యత్యాసాన్న ప్రయాణికుడు భారించాల్సి ఉంటుందని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

**ఆ రెండు పండుగలకు 12 వేల స్పెషల్ ట్రైన్లు**

త్వరలో దీపావళి, ఛట్ పూజ సీజన్ సమీపిస్తున్న క్రమంలో స్వస్థలాలకు వెళ్లి పండుగ సంబరాల్లో పాల్గొనేందుకు ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సంతోషకరమైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ప్రయాణీకులకు మరో పండుగలాంటి వార్త చెప్పింది. ఈ సీజన్‌లో సౌకర్యవంతమైన ప్రయాణం కోసం 12 వేల ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించారు. ఈ రైళ్లు దేశంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణీకులు సులభంగా చేరుకునేలా చేస్తుంది. ఈ నిర్ణయం పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా చేస్తూ ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని ఇండియన్ రైల్వేస్ అందించనుంది.

# గ్రూప్-1 పరీక్ష రద్దు చేయాలని కవిత డిమాండ్

మొదటి పేజీ తరువాయి

మద్దతుగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జాగృతి కార్యకర్తలు, గ్రూప్ 1 అభ్యర్థులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ పరీక్ష రద్దు చేయాలని తెలంగాణ జాగృతి తెలంగాణ పబ్లిక్ కమిషన్‌ను ముట్టడి చేసిన ప్రభుత్వంలో చలనం లేదన్నారు. రాహుల్ గాంధీ మాటలు నమ్మి నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని, నిరుద్యోగులను మోసం చేస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులే కూలగొడుతారన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటుంబాలకు బోనస్ ఉద్యోగాలు ఇచ్చుకోండి కానీ, బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దని, ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ఇంతవరకు రిలీజ్ చేయలేదని, రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చి నిరుద్యోగుల కాళ్ళు పట్టుకొని ఓట్లు అడిగి, వారినే మోసం చేశారని ఆరోపించారు. అంతే కాకుండా ప్రభుత్వం పాత ఉద్యోగాలు ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చాము అని గొప్పలు చెప్పుకుంటుందన్నారు. అవసరం అయితే హరగోపాల్ సార్‌ను కలుస్తానని త్వరలోనే రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# శ్రమ శక్తి నీతి-2025 ముసాయిదా విడుదల

మొదటి పేజీ తరువాయి



ఎంప్లాయిమెంట్ పాలసీ ముసాయిదాను బుధవారం విడుదల చేసింది. అసంఘటిత రంగం నుంచి ఎక్కువ మందిని సాధారణ, సురక్షితమైన ఉద్యోగాల్లోకి తీసుకురావడం దీని లక్ష్యం. ఈ పాలసీ నైపుణ్యాభివృద్ధికి కూడా తోడ్పడుతుంది. తద్వారా ఉద్యోగార్థులు మెరుగైన ఉద్యోగాలను వెతుక్కోవచ్చు. ముఖ్యంగా తయారీ, పర్యాటకం, సేవలు వంటి ఎక్కువ అవసరం ఉన్న రంగాల్లోకి వెళ్లవచ్చు. ఈ పాలసీ ద్వారా కార్యాలయాలను సురక్షితంగా మార్చడంతో పాటు ఉద్యోగులకు ఆరోగ్య బీమా, పెన్షన్లు వంటి సామాజిక భద్రతను అందించాలని కూడా ప్రభుత్వం భావిస్తోంది. ఇదే సమయంలో కంపెనీల నియమ, నిబంధనలను సులభతరం చేయనుంది. దానివల్ల కంపెనీలు ఎక్కువ మందిని నియమించుకునే వెసులుబాటు ఉంటుంది. ప్రధానంగా మహిళలు, యువతకు ఉద్యోగ అవకాశాలను పెంచడంపైనే ఈ పాలసీ ప్రత్యేక దృష్టి సారిస్తుంది. దీనికి సంబంధించి మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి ప్రభుత్వం కార్మిక సర్వేలు, ఈ-శ్రమ్ పోర్టల్ నుంచి రియల్ డేటాను ఉపయోగిస్తోంది. అసంఘటిత రంగంలో ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు రివార్డులు కూడా ప్రభుత్వం ఇవ్వనుంది. ఈ కొత్త పాలసీని తీసుకురావడం ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు/ఉద్యోగులకు సహాయంగా ఉంటుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

# సారీ చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటి పేజీ తరువాయి



అనలేదని నేను ఆ మాట అనకపోయినా పత్రికల్లో వచ్చిన దానికి అడ్లూరి బాధపడితే వ్యక్తిగతంగా క్షమాపణలు కోరుతున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ నాకు ఆ సంస్కృతి నేర్పలేదన్నారు. మంత్రి అడ్లూరికి, నాకు పార్టీ సంక్షేమం తప్ప మరో ఉద్దేశం లేదని అన్నారు. కాగా ఇరువురు మంత్రుల మధ్య వివాదం నేపథ్యంలో బుధవారం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తన నివాసంలో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి పొన్నం, అడ్లూరి ఇద్దరు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరు మంత్రుల మధ్య టీపీసీసీ చీఫ్ సయోధ్య కుదిర్చారు. అనంతరం ఈ ముగ్గురు కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

# సచేత్ యాప్‌ను అందరూ డౌన్‌లోడ్ చేసుకోవాలి



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): జాతీయ విపత్తుల నిర్వహణ సేవల్లో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అగ్రస్థానంలో ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. జాతీయ విపత్తుల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అందిస్తున్న సేవలతోపాటు జాతీయ విపత్తుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధికారులను కోరారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ‘సచేత్ యాప్ ను ప్రతి ఒక్కరూ డౌన్ లోడ్ చేసుకునేలా చైతన్యం కలిగించాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ రెస్క్యూ సిబ్బందికి క్లిష్టమైన సమయాల్లో రోప్స్, గ్యాస్ కట్టర్స్, జాకెట్ వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని కోరారు. బుధవారం న్యూఢిల్లీలోని ఎన్డీఎంఏ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సంస్థ ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్డీఎంఏ ఉన్నతాధికారులతో సమావేశమై సంస్థ అందిస్తున్న సేవలను, చేపడుతున్న కార్యాచరణను అడిగి తెలుసుకున్నారు. ఎన్డీఎంఏ సేవలకు సంబంధించి కేంద్ర మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ప్రధానంగా తెలంగాణ, పంజాబ్, ఢిల్లీ వరదల (2025)తోపాటు సిక్కిం వరదలు, వయనాడ్ ల్యాండ్‌స్లైడ్, హిమాచల్ వరదల సమయంలో, బాలాసోర్ రైల్వే ప్రమాదం (2023), సిల్క్యారా టన్నెల్ రక్షణ చర్యల్లో(2023) భాగంగా ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అందించిన సాహసోపేత చర్యలను వివరించారు. Yuva Aapda Mitra Scheme కింద NCC, NYKS, BSG, NSS సంస్థల నుండి యువ వాలంటీర్లను చేర్చి, 28 రాష్ట్రాల్లో 2,37,326 వాలంటీర్లు మరియు 1,300 మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వబడింది, ఈ సంస్థలతో కలిసి విపత్తు స్పందన సేవల్లో యువతను భాగస్వామ్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. విపత్తు సేవలు అందించే విషయంలో జపాన్, రష్యా, జర్మనీ, మాల్దీవులు, చిలీసహా 14 దేశాలతో అంతర్జాతీయ అవగాహన ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. అత్యధిక వర్షాలు, వరదలు, విపత్తులకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేందుకు ‘సచేత్ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 13.9 లక్షల డౌన్ లోడ్స్ చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా ఎక్కడ ఏ విపత్తు వచ్చే అవకాశం ఉందనే సమాచారం ప్రజలకు తెలుస్తుందని, తద్వారా ఆ విపత్తు నుండి బయటపడే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అద్భుతమైన సేవలు అందిసున్నప్పటికీ సరైన ప్రచారం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తుఫానులు, వరదలుసహా పెను ప్రమాదాలు ఏర్పడిన సమయంలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సాహసోపేత సేవలు అందిస్తున్న విషయంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా సచేత్ యాప్ ను దేశ పౌరులంతా డౌన్ లోడ్ చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. రెస్క్యూ సిబ్బందికి జాకెట్, రోప్స్, గ్యాస్ కట్టర్స్ వంటి మౌలిక సదుపాయాలను కచ్చితంగా సమకూర్చాలన్నారు. దిశ మీటింగ్‌లో ఎన్డీఎంఏ సేవలను ఒక అంశంగా చేర్చే అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. అంతిమంగా ప్రతి భారతీయుడు - ప్రతి విపత్తుకూ సిద్ధంగా ఉండేలా సంసిద్ధులను చేయాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు.

# మొక్కజొన్న రైతుల కష్టాలు కనిపించడం లేదా..?



మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డికి బుధవారం హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. ముఖ్యమంత్రి అలసత్వం వీడి అప్రమత్తతతో ఉండాలన్నారు. తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. క్వింటాలుకు రూ. 2400 దక్కాల్సిన మక్కలకు రూ. 1600కే కొనడం అన్యాయం అని రైతులను దళారులు దోచుకుంటుంటే మీకు సంతోషమా అని నిలదీశారు. మీ ఢిల్లీ టూర్లు, సెటిల్మెంట్లు, సొంత పనులు పక్కనబెట్టి అన్నదాతల ఆవేదన వినాలన్నారు. మద్దతు ధరతో పాటు మీరు ఇస్తామన్న రూ.330 బోనస్ ఇవ్వాల్సిందేనని తక్షణమే రాష్ట్రంలోని అన్ని మార్కెట్లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఆందోళనలు చేపడతామన్నారు.

# ప్రైవేట్ కాలేజీల సమ్మె వాయిదా

మొదటి పేజీ తరువాయి

ప్రకటించింది. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న బకాయిలను చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో సమ్మెను వాయిదా వేసినట్లు తెలిపింది. పెండింగ్ లో ఉన్న రూ.1000 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13వ తేదీ నుంచి రాష్ట్రంలో అన్ని ప్రైవేటు, డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, బీఈడీ కాలేజీలు సమ్మె చేస్తాయని వారంరోజుల క్రితం తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. దీపావళి నాటికి ప్రైవేటు కాలేజీల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల్లో రూ.300కోట్లు చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీంతో సమ్మెను వాయిదా వేస్తూ సమాఖ్య నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బకాయిలు చెల్లించకపోతే ఈనెల 23వ తేదీ నుంచి కాలేజీల బంద్ చేపడుతామని సమాఖ్య తెలిపింది.

# టి-ఫైబర్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ (ఐఎంసీ) 2025లో టి-ఫైబర్ పైలట్ విలేజెస్ డిజిటల్ ఇన్ క్లూజన్ విజయానికి ప్రశంసలు పొందాయి. కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ చొరవను ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా అభివర్ణించారు. గ్రామీణ బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీకి వినూత్న విధానాన్నిఅవలంభిస్తున్నందుకు తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబును అభినందించారు. ఈసందర్భంగా కేంద్ర సమాచారశాఖమంత్రి అధ్యక్షతన జరిగిన ఐటీ మంత్రుల రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణమంత్రిశ్రీధర్ బాబు పాల్గొన్నారు. భారత్ నెట్ అమలును వేగవంతం చేయడానికి, రైట్ ఆఫ్ వే (ఆర్ఓడబ్ల్యూ) సవాళ్లను పరిష్కరించడానికి, జాతీయ, రాష్ట్ర డిజిటల్ ఆస్తులను రక్షించడానికి సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్ వర్క్ లను బలోపేతం చేయడానికి కేంద్రంతో భాగస్వామ్యం కుదుర్చుకోవడానికి తెలంగాణ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

ప్రతి ఇల్లు, సంస్థ, వ్యాపారాలకుహై-స్పీడ్ కనెక్టివిటీని అందించే లక్ష్యంతో ఏర్పాటుచేసినరాష్ట్ర ప్రధాన బ్రాడ్బ్యాండ్ చొరవ అయిన టి-ఫైబర్ కింద సాధించిన పురోగతిని ఆయన వివరించారు. మంత్రితో పాటు టి-ఫైబర్ మేనేజింగ్ డైరెక్టర్ వేణు ప్రసాద్ పన్నీరు కూడా ఉన్నారు. పైలట్ గ్రామాల నుంచి రాష్ట్ర విజయగాథలు, డేటా-ఆధారిత ఫలితాలను ఆయన వివరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2025 అక్టోబర్ 8 నుంచి అక్టోబర్ 11 వరకు నాలుగు రోజుల పాటుజరగనుంది. డిజిటల్ టెక్నాలజీ, టెలికాం ఆవిష్కరణలకు భారతదేశ ప్రధాన వేదికగావిధాన రూపకర్తలు, పరిశ్రమ నాయకులు, ప్రపంచ నిపుణులను ఒకచోట చేర్చింది.

# బీసీ రిజర్వేషన్లపై రాజకీయ డ్రామా

మొదటి పేజీ తరువాయి

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ డిమాండ్ చేశారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ పార్టీలో 12 మంది రెడ్లు ముఖ్యమంత్రులు అయ్యారని, చేయాలనుకుంటే బీసీ నుంచి వి. హన్మంతరావు లేదా అని ఆయన ప్రశ్నించారు. దళితులను ముఖ్యమంత్రిని చేయాలనుకుంటే వి. వివేక్, మల్లు రవి లాంటి వాళ్లున్నారని కేఏ పాల్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపై రాజకీయ డ్రామా జరుగుతోందని ఆరోపించారు. మొన్న సుప్రీంకోర్టులో, నేడు తెలంగాణ హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై కేసులు వేశారని మండిపడ్డారు. 28 మంది బీసీ నాయకులు పిల్ వేయడం పెద్ద డ్రామా అని కేఏపాల్ కొట్టిపారేశారు.

# అప్రమత్తమైన తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

ఉన్న SR-13 బ్యాచ్ సిరప్‌ను ఉపయోగించవద్దని డీసీఏ అడ్వైజరీ చేసింది. రాష్ట్రంలోని మెడికల్ స్టోర్‌లు ఆసుపత్రులలో ఆ బ్యాచ్ సిరప్‌లను సీజ్ చేయాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా మరో రెండు కాఫ్ సిరప్‌లపై నిషేధం విధిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బ్యాన్‌కు గురైన కాఫ్ సిరప్‌లలో రీలైఫ్, రెస్పిఫ్రెష్-TR సిరప్‌లు ఉన్నాయి. అయితే, ఈ రెండు దగ్గు మందులను మెడికల్ స్టోర్‌లలో ఎవరూ విక్రయించొద్దంటూ స్టేట్ డ్రగ్ కంట్రోల్ అథారిటీ తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక ఆధారాలు లభ్యం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ పై బుధవారం జస్టిసి బీవీ నాగరత్న, జస్టిస్ మహదేవన్ ధర్మాసనం విచారణ జరిపింది. విచాణ సందర్భంగా ఎఫ్ఎస్ఎల్ నివేదిక అందిందని అందులో డిజిటల్ ఫోరెన్సిక్ ప్లాట్ ఫామ్ నుంచి కీలక ఆధారాలు లభించాయని కోర్టుకు తెలిపారు. ఈ వాదనల అనంతరం తదుపరి విచారణను ధర్మాసనం అక్టోబర్ 14కు వాయిదా వేసింది. కాగా గత విచారణలో సందర్భంలో ప్రభాకర్ రావు దర్యాప్తునకు సహకరించడం లేదని ప్రభుత్వం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దాంతో దర్యాప్తుకు సహకరించాలని ప్రభాకర్ రావును కోర్టు ఆదేశించింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బడే నాగజ్యోతి



ములుగు, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీటీసీ ఆకుతోట రాజక్క- చంద్రమౌళిల కుమార్తె రుచిత, ప్రశాంత్ నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కోనేరు నగేష్, గండి కుమార్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, మాజీ ఎంపీటీసీ ఆరెందుల కుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ సూరం రమేష్, మాజీ ఉపసర్పంచ్ నల్లెల్ల ప్రభాకర్, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, కవ్వంపల్లి బాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు రాజా హుస్సేన్, వాంకుడోత్ రాందాస్, ఉయ్యాల భద్రయ్య, దూడబోయిన శ్రీనివాస్, కొనికంటి ప్రశాంత్, మేకల రాజు, యారా కుమారస్వామి, పాడియా చంటి, నునావత్ రాజశేఖర్, కోడిపాక మహేందర్, అరెపెల్లి కిషన్, కవ్వంపల్లి రాజు, మర్రి అంకుష్, బుట్టి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కార్యాలయాన్ని పరిశీలించిన డిప్యూటీ కమిషనర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): ప్రొహిబిషన్, ఎక్సైజ్ వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్ రావు బుధవారం జిల్లా ఎక్సైజ్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన 2025%-%27 సంవత్సరాల ఏ4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియను పర్యవేక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సులభతర దరఖాస్తు విధానం అమలు చేయాలని ఆయన ఆదేశించారు. అభ్యర్థులు సౌకర్యవంతంగా దరఖాస్తు చేసుకునేలా దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచడం, అప్లికేషన్ ఫీజు చెల్లించేందుకు అవసరమైన చలానాలను సమయానికి జనరేట్ చేయడం మరియు దరఖాస్తుదారులకు మార్గదర్శకత్వం అందించేందుకు హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి. శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం, ములుగు, ఏటూరునాగారం స్టేషన్ల ఎక్సైజ్ సి.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అధికమవుతున్న సైబర్ నేరాలు?

**రోజుకో రకమైన నేరాలు వెలుగులోకి?**

**మోసపోయేదాకా తెలియని పరిస్థితి**

**ముందు జాగ్రత్త ముఖ్యం**

**పరమేశ్వర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్**




శాయంపేట, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): శాయంపేట మండల కేంద్రం మహిళా సమాఖ్య భవనంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారపెల్లి క్రాంతికుమార్ విడ్స్ కౌన్సిలర్ అధ్యక్షత వహించగా స్థానిక ఎస్ ఐ జక్కుల పరమేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజుకు ఒక రకంగా ఎప్పుడు ఏం జరుగుతుందో ఎలా మోసం జరుగుతుందో తెలిసేలోపే ఆర్థిక నష్టం జరుగుతుందని అన్నారు, ప్రస్తుత కాలంలో జరిగే మోసాలు బహుమతులు గెలుచుకున్నారని, మీ సంబంధికులు పోలీస్ స్టేషన్లో ఉన్నారని మీ వాళ్లకు ప్రమాదం జరిగిందని, ఇలా అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరూ మీ పిల్లలు స్మార్ట్ ఫోన్ వాడే విధానాన్ని గమనించి తగిన జాగ్రత్తలు చెప్పాలని, మనీ యాప్ జోలికి వెళ్లకుండా, వాటి ద్వారా వచ్చే నష్టాలను పిల్లలకు తెలియజేయాలని అన్నారు. అదే విదంగా సైబర్ నేరాల ద్వారా మోసపోయామని వెంటనే గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందిస్తే మీ డబ్బును రక్షించే ప్రయత్నం చేయొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు జిల్లా, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రారంభం నుండి ముగింపు వరకు సమర్థవంతంగా నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు, పరిశీలన, గుర్తులు కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిషా నిర్దేశం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని, మారిన అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఏదైనా డౌట్స్ వస్తే చాలా సమస్యలు వస్తాయని, ముందు నుండే సమగ్రమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి పొరపాటుకు నిర్వహించొచ్చని వివరించారు. ఎన్నికలు ట్రాన్స్పరెన్సీ, సక్సెస్ ఫుల్ గా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డిపిఓ దేవ్ రాజ్, ఆర్వోలు, ఏఆర్వోలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం ప్రాంగణ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): బుదవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఈ ఎన్ సి ప్రహరీ గోడ మార్కింగ్ ను కలెక్టర్ కు చూపించి పని పురోగతి ప్రణాళిక గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మేడారం దేవాలయం ప్రాంగణ అభివృద్ధి పనులలో భాగస్వాములైన అధికారులతో కలసి ప్రారంభించబడిన అభివృద్ధి పనులను నిశితంగా పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం మరియు భక్తుల రద్దీకి సంబంధించి చెయవలసిన పనుల పై పలు సూచనలను అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆండ్ బి ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్, ఆర్కిటెక్ట్, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాధ్యం కానీ హామీలతో మోసం చేస్తున్న కాంగ్రెస్

## పత్తిపాకలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ



శాయంపేట, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా మాజీ జెడ్పిచైర్ పర్సన్%ద% బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ గండ్ర జ్యోతి గార్ల ఆదేశానుసారం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి మరియు మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డు ప్రజలకు ఇస్తూ, వివరిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. 22 నెలల కాంగ్రెస్ పాలనలో రైతులకి ఇస్తామని చెప్పిన రైతు భరోసా కింద రైతులకు/కౌలు రైతులకు రూ 76,000/-బాకీ, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల ఋణమాఫీ చేస్తా అని తెలంగాణలోని అన్ని దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి చేయలేదు, మహిళలకు ఇస్తామన్న నెలకు రూ. 2500/- ఇవ్వకుండా రూ 55,000/బాకీ, వృద్దులకు పెన్షన్ అవ్వకు ,తాతకు, వితంతువులకి నెలకు 4,000హామీ రూ 44,000బాకీ, వికలాంగులకి నెలకు 6,000/- హామీ రూ 44,000/- బాకీ, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్ష రూపాయలు కేసీఆర్ ఇస్తే మేము తులం బంగారం ఇస్తామని ఆశ పెట్టిందు ఇవ్వలేదు, విద్యార్థినులకు స్కూటీ బాకీ, విద్యా భరోసా కార్డు విద్యార్థులకు 5 లక్షలు బాకీ, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు బాకీ,

నిరుద్యోగ భృతి 22 నెలలకు రూ 88,000/- బాకీ, ఫీజు రీయింబర్స్మెంట్ కింద కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలు 8,000 కోట్లు బాకీ, వరి పంటకు రూ 500 బోనస్ కింద ప్రతి ఎకరాకు 12,500 హామీ నాలుగు పంటలకు ప్రతి ఎకరాకు 50 వేలు బాకీ,

రైతు కూలీలకు (ఉపాధి హామీ) సంవత్సరానికి రూ 12 వేల హామీ రూ 24000 బాకీ, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల హామీ రెండు సంవత్సరాలకు 24 వేల రూపాయలు బాకీ అంటూ ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఒక యూరియా బస్తా కోసం తన పంటను బతికించడానికి రైతులు రోజుల తరబడి పని వదులుకొని పడి కాపులు కాసినవి ఈ సందర్భంగా ప్రజలు గుర్తు చేస్తూ కేసీఆర్ పాలనలో ఆటో పంపితే బస్తాలు ఇంటికి వచ్చేవని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్ కి తగిన బుద్ధి చెప్తామన్నారు. ఓటు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డ్ చూపించి బాకీ చెల్లించి ఓటు అడగాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పసుల ప్రవీణ్, మాజీ మండల అధ్యక్షులు ఘంటా శ్యాంసుందర్ రెడ్డి, పత్తిపాక ముఖ్య నాయకులు బి.నారాయణరెడ్డి, పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, వైద్యుల తిరుపతిరెడ్డి, సాంబరెడ్డి, చల్లా సమ్మిరెడ్డి, తుడుం వెంకటేష్, గజ్జి రమేశ్, పోతుగంటి సుభాష్, నక్క రాజు మరియు కార్యకర్తలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి అంతం మన పంతం

**క్షయ వ్యాధిపై నెలవారి సమీక్ష సమావేశం**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్**



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): బుధవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ సంబంధిత ఆధికారులతో క్షయ వ్యాధి నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, రెండు వారాల మించి దగ్గు ఉన్న వారందరినీ, గుర్తించి తెమడ పరీక్ష చేయించాలని, అవసరమైతే ఎక్రే కూడా తీయించడానికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి పంపించాలని, టీబీ వ్యాధి ఆరు నెలలు మందులు వాడినచో నయం చేయబడుతుందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్ఫుటం క్యాంప్స్ పెట్టాలని, జిల్లాలో క్షయ వ్యాధి అంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్,టీబీ కోఆర్డినేటర్ నీలిమా శ్వేత, అశోక్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్, ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు అండగా ఉంటాం

## కాంగ్రెస్ నాయకులను ఎక్కడ కనపడితే అక్కడ నిలదీయాలి

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్





హనుమకొండ, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): ఆటో అన్నలకు కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రత్యేకంగా తయారు చేసి ఆటో డ్రైవర్లకు అందజేసిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, హనుమకొండ లోని కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఈ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ బాకీ కార్డుతో పాటు, ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఎన్నికల హామీలు అమలుకు నోచుకోకపోవడంతో కాంగ్రెస్ ఆటో అన్నలకు బాకీ కార్డును ప్రత్యేకంగా తయారు చేసి ఈ రోజు ఆటో డ్రైవర్లకు అందించడం జరిగింది. గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సుతో ఆటో కార్మికుల పొట్టకొట్టిందని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను ఎక్కడపడితే అక్కడ నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు గాని హామీలతో గద్దెనెక్కి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ గారు 14 ఏళ్ల పాటు తెలంగాణ అంతట తిరిగి ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొని తెలంగాణను సాధించి పదేళ్లపాటు సంక్షేమం, అభివృద్ధితో కూడిన పాలన అందించారని, దేశం మొత్తం కూడా తెలంగాణ వైపు చూసిందని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా విద్యా,ఉద్యోగ, ఉపాధి రంగాలలో ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి సాధించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో ఎన్నికల సమయంలో క్యారెంటీ కార్డు అని, ఆరు గ్యారెంటీలు అని, 420 హామీలతో పేరుతో గద్దెనెక్కినదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అనేక హామీలు ఇచ్చి... ఏ వర్గం ప్రజలను కూడా న్యాయం చేయలేదని అన్నారు. ఏ వర్గాలకైతే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందో ఆ వర్గం ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని అడిగితే బీఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై అనేక కేసులు పెడుతూ చిత్రహింసలకు గురి చేస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు కేసులు కొత్త కాదని, కేసులకు భయపడేది లేదన్నారు. కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ, కాంగ్రెస్ తో మీలాఖత్ అయి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దెబ్బతీస్తుందన్నారు. గ్యారెంటీలలో ఆటో కార్మికులకు నెలకు రూ.1000, వితంతువులకు రూ. 2500, వికలాంగులకు రూ.6000, విద్యార్థులకు స్కూటీలు ఇస్తానని మభ్యపెట్టి, గద్దెనకినటువంటి ప్రభుత్వం వాటిని 22 నెలలు అయినా అమలు చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల బతుకులను చిందర వందర చేసిందని అన్నారు. అనేక మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని, దానికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని అన్నారు. పాలన అంతా కూడా రివర్స్ గేర్ లో జరుగుతుందని, బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఆటో కార్మికుని కాపాడుకుంటారని అన్నారు. కేసులకు భయపడేది లేదని కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే అన్ని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# కనీస మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలి

## అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): పత్తి పంటను కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా మార్కెటింగ్, పోలీస్, వ్యవసాయ, విద్యుత్, రవాణా, తూనికలు కొలతలు అధికారులతో పత్తి కొనుగోలు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2025%-%26లో జిల్లాలో 98,260 ఎకరాలలో పత్తి సాగు జరిగిందని, 11,79,000 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అక్టోబర్ మాసం తర్వాత పత్తి దిగుబడి ప్రారంభమవుతుందని, నవంబర్, డిసెంబర్ నెలల్లో అధికంగా పంట రాక ఉంటుందని వివరించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువగా మార్కెట్‌లో రేటు పలికితే వెంటనే సీసీఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసేందుకు భూపాలపల్లి, కాటారం మరియు చిట్యాల మార్కెట్ పరిధిలో మొత్తం 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పత్తి తేమ శాతం 8% ఉన్నప్పుడు కనీస మద్దతు ధర రూ. 8,110గా ఉన్నదని చెప్పారు. రైతులు తమ పత్తిని మధ్యవర్తులు లేదా దళారులకు అమ్మకుండా, కనీస మద్దతు ధర కంటే తక్కువ ధర పలికినప్పుడు సీసీఐ కేంద్రాలలో అమ్మాలని సూచించారు. జిన్నింగ్ మిల్లుల్లో నీరు, విద్యుత్, టాయిలెట్ సదుపాయాలు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలైన మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవాలని, దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రైతులకు స్లాట్ బుకింగ్ తప్పనిసరి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. రైతులు పత్తి పంటను జిన్నింగ్ మిల్లు లేదా పత్తి కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్లే ముందు కప్పాస్ కిసాన్ యాప్ ద్వారా తప్పనిసరిగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. స్లాట్ బుకింగ్ చేయని రైతుల పత్తిని కొనుగోలు కేంద్రంలో స్వీకరించరని స్పష్టం చేశారు. ఈ చర్య రైతుల రాకపోకలు సౌకర్యవంతంగా ఉండటానికి, జిన్నింగ్ మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా ప్రతిరోజు పరిమిత సంఖ్యలో పత్తి లాట్లు స్వీకరించేందుకు ఉద్దేశించిందని తెలిపారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి అమ్మవద్దని, ప్రైవేట్ వ్యాపారులు లేదా మధ్యవర్తుల వాగ్దానాలకు లోనుకాకూడదని స్పష్టంచేశారు. పత్తి పంట తేమ శాతం పై కరపత్రాలు, అవగాహన ప్రచారం విస్తృతంగా చేపట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అగ్నిప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని తెలిపారు. రైతులు కప్పాస్ కిసాన్ యాప్ ద్వారా రిజిస్టర్ అయి, స్లాట్ బుకింగ్ చేసుకొని పత్తిని అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్, జిల్లా అగ్నిపక అధికారి వి సతీష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, జిల్లా తూనికలు కొలతల అధికారి శ్రీలత, రవాణా శాఖ అధికారి సంధాని, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు యజమానులు, మార్కెట్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప ఆలయంలో వరల్డ్ హెరిటేజ్ వాలంటరీ క్యాంపు

## ఆలయ నిర్మాణ వైభవాన్ని చాటేందుకు 12 రోజుల శిబిరం

## భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం



ములుగు, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): యునెస్కో గుర్తింపు పొందిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (రామప్ప) ప్రాంగణంలో బుధవారం వరల్డ్ హెరిటేజ్ వాలంటరీ క్యాంప్ ఘనంగా ప్రారంభమైంది. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ పాండురంగరావు అధ్యక్షతన, భారత పురావస్తు శాఖ, తెలంగాణ పర్యాటక శాఖ, యునెస్కో ఇండియా, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి. పాపారావు జ్యోతిప్రజ్వలన చేసి క్యాంపును ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యునెస్కో గుర్తింపు పొందేందుకు ఇంటాక్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగరావు గత 12 సంవత్సరాలుగా చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా హెరిటేజ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. ఈ 12 రోజుల క్యాంపులో 40 మంది వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడానికి సుమారు 30 మంది నిపుణులను నియమించినట్లు పాపారావు తెలిపారు. రామప్ప ఆలయ నిర్మాణ శైలి, వినియోగించిన వస్తువులు, ఇంజనీరింగ్ టెక్నాలజీ, శిల్ప కళా వైభవం గురించి వాలంటీర్లకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సెషన్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కట్టడాల సంరక్షణ, వారసత్వ అభివృద్ధిపై నిపుణుల మార్గదర్శకత్వంలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. గ్రామస్థాయిలో జరిగే ఈ శిక్షణల ద్వారా భారతీయ సంస్కృతి, కాకతీయ వైభవం గురించి భావితరాలకు అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# న్యూఢిల్లీలో అంతర్జాతీయ సౌర కూటమి సదస్సు

మొదటి పేజీ తరువాయి

నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రి ప్రహ్లాద్ జోషి, ఈ కార్యక్రమంలో సభ్య దేశాలు పురోగతిని సమీక్షిస్తాయి, సవాళ్లను పరిష్కరిస్తాయి మరియు అందరికీ సరసమైన సౌరశక్తి అనే ఒకే దార్శనికత వైపు చర్యలను సమలేఖనం చేస్తాయి. భారతదేశం తన మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో 50 శాతం శిలాజేతర ఇంధన వనరుల నుండి ఐదు సంవత్సరాల క్రితం సాధించిందని, ఇది లక్ష్యానికి ముందే సాధించిందని ఆయన అన్నారు. భారతదేశం ప్రపంచంలో 3వ అతిపెద్ద సౌర ఉత్పత్తిదారు మరియు పునరుత్పాదక ఇంధన వృద్ధికి ప్రపంచంలో 2వ అతిపెద్ద మార్కెట్ అని ఆయన అన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ యోజన కింద 20 లక్షలకు పైగా గృహాలు ఇప్పటికే తమ పైకప్పులపై సౌర విద్యుత్తు నుండి ప్రయోజనం పొందుతున్నాయని శ్రీ జోషి అన్నారు. అంతర్జాతీయ సౌర కూటమి డైరెక్టర్ జనరల్ ఆశిష్ ఖన్నా ఆకాశవాణి న్యూస్‌తో మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో 124 దేశాలు పాల్గొంటాయని, దేశవ్యాప్తంగా 40 మందికి పైగా మంత్రులు ఈ సమావేశానికి హాజరవుతారని అన్నారు. సౌరశక్తి శక్తిని ఉపయోగించుకోవాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికతను సౌర కూటమి ముందుకు తీసుకెళ్తుందని ఆయన అన్నారు. ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ అనేది 124 సభ్య దేశాలు మరియు సంతకం చేసిన దేశాలతో కూడిన అంతర్జాతీయ సంస్థ. ప్రపంచవ్యాప్తంగా ఇంధన ప్రాప్యత మరియు భద్రతను మెరుగుపరచడానికి మరియు కార్బన్-తటస్థ భవిష్యత్తుకు స్థిరమైన పరివర్తనగా సౌర శక్తిని ప్రోత్సహించడానికి ఇది ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుంది. ఇది వ్యవసాయం, ఆరోగ్యం, రవాణా మరియు విద్యుత్ ఉత్పత్తి రంగాలలో సౌరశక్తి వినియోగాన్ని కూడా ప్రోత్సహిస్తుంది.

# దళిత జాతి ద్రోహి పొన్నం ప్రభాకర్

## మంత్రి పదవి నుండి తొలగించాలి

## పొన్నం ప్రభాకర్ దిష్టి బొమ్మ దగ్ధం అడ్డుకున్న సీఐ రవికుమార్

## ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



హనుమకొండ, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): మాదిగ సామాజికవర్గానికి చెందిన గౌరవ మంత్రివర్యులు ఆడ్లురి లక్ష్మణ్ పై అనుచిత వాక్యలు చేసినందుకు నిరసనగా మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టి బొమ్మను కెయూ రెండొవ గేట్ దగ్గర ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దహనం చేస్తుండగా కెయూ సీఐ రవికుమార్ అడ్డుకోవడం జరిగింది అనంతరం ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన గౌరవ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ని దున్నపోతు అని అనుచిత వాక్యాలు చేయడం బాధాకరం అని మంద నరేష్ అన్నారు హుస్నాబాద్ నియోజకవర్గంలో దళితుల ఓట్లతో గెలిచినా పొన్నం ప్రభాకర్ మంత్రి అయ్యాక దళితుల పట్ల అహంకారపు మాటలు మాట్లాడటం సిగ్గు చెటని ఎస్సిల బీసీల మధ్య గొడవలు పెట్టియాలని చూస్తున్న పొన్నం ప్రభాకర్ నీ మంత్రి పదవి నుండి తొలగించి మరో బీసీ వ్యక్తికి రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి మంత్రి పదవి ఇవ్వాలని మంద నరేష్ అన్నారు. దళితుల జోలికి వస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని మంద నరేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెయూ ఏభిఎస్ఎఫ్ నాయకులు అర్షం చరణ్ నందు పవన్ రాజు అఖిల్ కిరణ్ సాయి వెంకటేష్ సూర్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.



సంపాదకీయం



# పాక్ నయవంచక విధానాలు!

ఆపరేషన్ సిందూర్ ద్వారా చావుదెబ్బతిన్న పాకిస్థాన్.. కాల్పుల విరమణ ఒప్పందాన్ని తెరపైకి తెచ్చి, మరింత నష్టం జరక్కుండా చూసుకుంది. లేకుంటే భారత్ చేతిలో చావుదెబ్బ తినివుండేది. కానీ ఇప్పుడా విషయం మరచిపోయింది. మళ్లీ యుద్ధ ప్రేలాపనలు పేలుతోంది. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్బాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాటలే ఇందుకు నిదర్శనం. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయ లేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు. ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అయితే వీటిని ఓ హెచ్చరికగా తీసుకుని జాగ్రత్తగా ఉండాల్సిన పాక్ నేతలు తరచూ మాటలు పేలుతూనే ఉన్నారు. ఇదంతా కేవలం అమెరికా అండచూసుకునే అని వేరుగా చెప్పనక్కరలేదు. అమెరికా కూడా గతాన్ని మరచి పాక్‌కు పాలుపోసి పెంచుతోంది. ఎందుకంటే ద్రోహం, వంచనకు మారుపేరు పాకిస్తాన్. ఇన్నాళ్లు కష్టకాలంలో ఆర్థికంగా, సైనికంగా రక్షిస్తూ వస్తున్న డ్రాగన్ కంట్రీ చైనాకు పాకిస్తాన్ నమ్మకద్రోహం చేస్తోంది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లు అమెరికా పంచన చేరి, చైనా ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు. రెండుదేశాల మధ్య పాకిస్తాన్ డేంజరస్ గేమ్ ఆడుతోంది. ఇటీవల, పాకిస్తాన్ ట్రంప్‌తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగు తోంది. ముఖ్యంగా, ఇరు దేశాల మధ్య ఖనిజ ఒప్పందం కుదిరింది. దీంతో బలూచిస్తాన్ ప్రాంతంలోని రేర్ ఎర్త్ మినరల్స్,రాగి వంటి లోహాలను అమెరికా కొల్లగొట్టడానికి చూస్తోంది. దీనికి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరిస్తోంది. నిజానికి ఇంతకాలం చైనాతో చెట్టాపట్టాలేసుకుని తిరిగింది. ఆపరేషన్ సిందూర్ లో కూడా చైనా సాయం తీసుకుంది. అమెరికా దగ్గరకు పిలిచి ముద్దు చేయడంతో ఇప్పుడు చైనాకు చెక్ పెట్టి అమెరికా పంచన చేరింది. అమెరికా, పాకిస్తాన్ స్నేహం భారత్‌కు ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే అమెరికా మద్దతుతో పాక్ బలుపు మాటలు మాట్లాడుతోంది. ఇక పస్నీ ద్వారా భారత వ్యూహాత్మక ఓడరేవు చాబహార్‌ని కౌంటర్ చేయవచ్చు. అమెరికా స్నేహం పాకిస్తాన్‌కు మిలిటరీ, ఇంటెలిజెన్స్ వంటి వ్యూహాత్మక సహకారాన్ని అందించవచ్చు. ఈ చర్యల ద్వారా పాకిస్తాన్తన రక్షణ ఒప్పందాలను మెరుగు పరుచుకోవచ్చు. పాకిస్తాన్ భౌగోళిక రాజకీయ విశ్వాసాన్ని పెంచుతుంది. భారత్‌తో పోలిస్తే తన స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఈ చర్యలు ఇరాన్‌కు కూడా ప్రమాదకరమే. ఇరాన్ షిప్పింగ్ లైన్లపై అమెరికా నిఘా పెరుగుతుంది. అమెరికా, పాక్ బంధంపై భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ట్రంప్ ఇప్పుడు భారత్‌ను ఇబ్బంది పెట్టే ఏ చర్యను కూడా వదలడం లేదు. నిజానికి పాకిస్తాన్ ద్వారా అరేబియా సముద్రానికి మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని 60 బిలియన్ డాలర్లతో చైనా చైనా–పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రారంభించింది. బలూచిస్తాన్‌లో గ్వాదర్ పోర్టును నిర్మించింది. అయితే, ఇప్పుడు ఈ గ్వాదర్ పోర్టుకు కేవలం 70 మైళ్ల దూరంలో అమెరికాతో కలిసి పస్నీ ఓడరేవును నిర్మించేందుకు పాకిస్తాన్ సిద్ధమైంది. ఇది భారత్ ఇరాన్‌లో నిర్మిస్తున్న చాబహార్ పోర్టుకు కేవలం 178 మైళ్ల దూరంలోనే ఉంది. చైనా, భారత్, ఇరాన్, ఇరాన్, సౌదీ అరేబియా వంటి దేశాలకు కీలమైన ఈ వ్యూహాత్మక స్థానాన్ని పాకిస్తాన్ అమెరికాకు స్థానం కల్పిస్తోంది. ఈ ఓడరేవు అరేబియా, హిందూ మహాసముద్రంలోని సముద్ర భద్రతకు కూడా చిక్కులు కల్పిస్తుంది. ఈ పస్నీ ఓడరేవు ద్వారా బలూచిస్తాన్‌లోని ఖనిజ సంపదను అమెరికాకు తరలించవచ్చని పాకిస్తాన్ భావిస్తోంది. అయితే, ఇప్పటి వరకు దీనిపై రెండు దేశాలు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఒక వేళ కార్యరూపం దాల్చితే, చైనాతో పాటు భారత్ ప్రయోజనాలకు కూడా తీవ్ర భంగం కలిగించవచ్చు. దీని నిర్మాణానికి 1.2 బలియన్ డాలర్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ ఓడరేవు బ్యాటరీ టెక్నాలజీ, క్షిపణుల తయారీ, అధునాతన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల్లో ఉపయోగించే రాగి, యాంటిమోనీ, నియోడైమియం వంటి ఖనిజాల ఎగుమతులకు గేట్‌వేగా మారుతుంది. సెప్టెంబర్ 8న పాకిస్తాన్ మిలిటరీ ఇంజనీరింగ్ కార్ప్సుతో 500 మిలియన్ల అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. పాకిస్తాన్ ఈ ఖనిజాల షిప్‌మెంట్‌ను మిస్సోరీకి చెందిన జా స్ట్రాటజిక్ మెటల్స్‌కి ఎగుమతి చేసింది. అమెరికాను మచ్చిక చేసుకుని భారత్‌పై పగతీర్చుకోవడానికి పాక్ వెనకాడకపోవచ్చు. ఆ దేశ రక్షణమంత్రి, ఆర్మీ చీఫ్‌లు అడపాదడపా చేస్తున్న వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవాల్సిందే.

# భారత్ నిర్ణయాలను శాసించలేం

- ఎవరితో సంబంధాలు కొనసాగించాలన్నది వారి ఇష్టం
- రష్యా చమురు కొనుగోళ్లే భారత్ ఆర్థిక వృద్ధికి కారణం కాదు
- ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ వెల్లడి



**న్యూయార్క్, అక్టోబర్ 8:** అమెరికా అధ్యక్షుడికి మెల్లగా సొంత వర్గం నుంచే వ్యతిరేకత వస్తోంది. ఆయన చర్యలు కొందరు జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో యాదార్థాలన ముక్కుసూటిగా చెప్పేస్తున్నారు. ప్రధానంగా రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోలుపై ట్రంప్ తీరును తప్పుపడుతున్నారు. భారత్ సార్వభౌమత్వ దేశమని ట్రంప్ సలహాదారు జెమిసన్ గ్రీర్ అన్నారు. ఆ దేశం సొంత నిర్ణయాలు తీసుకోగలదని తెలిపారు. ఇతర దేశాలు ఎవరితో సంబంధాలు కొనసాగించాలి.. ఎవరితో కొనసాగించ కూడదు అనేది మేం చెప్పాలనుకోవడం లేదు. ఈ విషయంలో మేం ఎవర్నీ శాసించడం లేదు అని గ్రీర్ తెలిపారు. రష్యా నుంచి కొనుగోలు చేసే చమురే భారత ఆర్థిక వ్యవస్థకు ఆధారం కాదని అమెరికా వాణిజ్య ప్రతినిధి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు జెమిసన్ గ్రీర్ అన్నారు. అయినా ఇప్పటికే భారత్ తన చమురు కొనుగోళ్లను మాస్కో నుంచి మళ్లిస్తోందని తెలిపారు. న్యూయార్క్‌లో జరిగిన ది ఎకనామిక్ క్లబ్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాతో భారత్‌కు బలమైన సంబంధాలు ఉన్నాయి. కానీ, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో మాస్కో నుంచి చమురును కొనుగోలు చేయలేదు. డిస్కౌంట్ ధరల కారణంగా గత రెండు, మూడేళ్ల నుంచి రష్యా చమురును ఎక్కువగా కొంటోంది. ఇది కేవలం వినియోగం కోసం మాత్రమే కాదు.. ఆ చమురును శుద్ధి చేసి రీసేల్ చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు కొనుగోళ్లు ఒక్కటే బలమైన ఆధారం కాదని అర్థమవుతోంది. అందుకే వారు ఇతర దేశాల నుంచి కొనుగోలు చేయాలని సూచిస్తున్నాం. దీన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాం. ఇప్పటికే వారు ఈ విషయంలో వైవిధ్యభరిత చర్యలు ప్రారంభించడం మేం చూస్తున్నాం అని గ్రీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్‌కు 40 బిలియన్ డాలర్లకు పైగా మిగులు ఉంటోంది. మేం వారికి విక్రయించే దానికంటే.. భారత్ మాకు అమ్మేవే ఎక్కువ. అయితే, రష్యా చమురును కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌పై యుద్ధానికి పుతిన్‌కు న్యూఢిల్లీ వనరులను అందించినట్లవుతోంది. మాస్కోపై ఒత్తిడి తెచ్చేందుకే భారత్‌పై ఈ స్థాయిలో సుంకాలు విధించాల్సి వచ్చింది. అయితే, టారిఫ్‌ల విషయంలో అమెరికాతో ఆ దేశం గొప్ప డీల్ చేసుకుంటోందని గ్రీర్ వెల్లడించారు. దీనిని బట్టి మెల్లగా వాస్తవాలను ట్రంప్ బృందం గుర్తిస్తోందని తెలుస్తోంది.

# బంగారం ధరల దూకుడు


## రోజురోజుకు సరికొత్త రికార్డు ● తాజాగా రూ.1.25 లక్షలకు చేరిక

**హైదరాబాద్, అక్టోబర్ 8:** ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. బంగారం ధర రోజుకో సరికొత్త రికార్డును నమోదు చేస్తోంది. మొన్నటి వరకు 10 గ్రాముల ధర రూ.లక్ష దాటితేనే ఔరా అనుకున్న వాళ్లంతా.. తాజాగా రూ.1.25 లక్షలకు చేరుకోవడం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అంతర్జాతీయంగానూ పుత్తడి ఔన్సు తొలిసారి 4వేల డాలర్ల మార్కును దాటింది. అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్, ఆ దేశ ఆర్థిక పరిస్థితిపై నెలకొన్న అనిశ్చితులు పసిడికి తాజాగా డిమాండ్ పెంచుతున్నాయి. బంగారం ధర బుధవారం మరింత పెరిగింది. ఒక్కరోజే రూ.2,290 పెరిగి ఆల్‌టైమ్ హైకి చేరింది. బుధవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర తొలిసారి రూ.1,26,070కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,750కి చేరింది. మరోవైపు వెండి ధర కూడా బంగారంతో పోటీపడి మరీ పెరిగిపోతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.58 లక్షలుగా ఉందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. పసిడి ధరలు పెరగడానికి అనేక కరాణాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులకు తోడు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ కూడా ఓ కారణంగా పేర్కొంటున్నాయి. వడ్డీరేట్లను ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఇంకా తగ్గిస్తుందన్న అంచనాల మధ్య మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత సాధనమైన పుత్తడి వైపునకు మళ్లిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. దీంతో పసిడి ధరలు అంతకంతకూ పెరుగుతూ పోతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,780 వద్ద కొనసాగు తోంది. 22 క్యారెట్ల పసిడి రూ.1,12,900 పలుకుతోంది. అటు వెండి సైతం కిలో రూ.1.56 లక్షలు దాటింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 48.62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.79గా ఉంది.అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యంపై టారిఫ్‌ల ప్రభావం, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, కేంద్ర బ్యాంకులు కొనుగోళ్ల కారణంగా సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే పుత్తడి వైపు పెట్టుబడులు మళ్లడమే దీనికి కారణం. దాదాపు రెండేళ్లక్రితం ఔన్సు బంగారం ధర 2 వేల డాలర్ల దిగువనే ఉండేది. అలాంటిది ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలోనే దాదాపు 50 శాతం మేర పెరగడం గమనార్హం. ఈ పెరుగుదలతో పసిడి కొనుగోళ్లకు ప్రజలు వెనకడుగు వేస్తున్నారు. పండగ సీజన్‌లో వ్యాపారాలు తగ్గడంతో ఆభరణ వ్యాపారులు సైతం ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# భారత్‌తో యుద్ధ ప్రమాదం తొలగిపోలేదు

## అలాంటిది వస్తే ఈసారి మాదే పైచేయి

## పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్



**లాహోర్, అక్టోబర్ 8:** ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్బాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫ లితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు.పాక్ మీడియాకు ఇచ్చిన ఇంట ర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లే దు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాల ను కొట్టిపారేయలేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరు గైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్ర వాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు.ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. ‘భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అంతేగాక, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సైనికులను ఆదేశించారు. పూర్తి సన్నద్ధంగా ఉండండి. దేవుడు వాంఛిస్తే ఆ అవకాశం త్వరలోనే మనకు వస్తుంది అని భారత జవాన్లకు ఆయన పిలుపునిచ్చారు.

# మయన్మార్‌లో తీవ్ర విషాదం

## బౌద్ధ ఉత్సవంపై బాంబులతో దాడి

## 24 మంది మృత్యువాత..47మందికి తీవ్ర గాయాలు




**న్యూఢిల్లీ, అక్టోబర్ 8:** మయన్మార్‌లో విషాదం చోటుచేసుకుంది. బౌద్ధ ఉత్సవంపై పారాగ్లైడర్ బాంబు దాడి జరిగింది. ఈ ఘటనలో 24 మంది మృతి ప్రాణాలు కోల్పోయారు. 47 మంది గాయపడ్డారు. గుమిగూడిన జనంపై రెండు బాంబులు వేయడంతో 24 మంది చనిపోయారని జుంటా వ్యతిరేక పీపుల్స్ డిఫెన్స్ ఫోర్స్‌కు చెందిన స్థానిక అధికారి తెలిపారు. 47 మంది గాయపడ్డారని చెప్పారు. బౌద్ధ మూలాలతో కూడిన జాతీయ సెలవుదినం అయిన థాడింగ్యుట్ పండుగ కోసం సోమవారం సాయంత్రం చాంగ్ యు టౌన్‌షిప్‌లో సుమారు 100 మంది గుమిగూడి ఉండగా ఈ దాడి జరిగింది. థాడింగ్యుట్ పండుగను లైట్ల పండుగ అని కూడా పిలుస్తారు. మయన్మార్ అంతటా కొవ్వొత్తులు, లాంతర్లు. సామూహిక సమావేశాలు నిర్వహిస్తారు. ఈ సమావేశం సైనిక నిర్బంధం, రాబోయే ఎన్నికలను నిరసిస్తూ.. అలాగే ఆంగ్ సాన్ సూకీతో సహా రాజకీయ ఖైదీల విడుదల కోసం కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. 2021 తిరుగుబాటులో సైన్యం అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుంచి మయన్మార్ అంతర్యుద్ధంలో కొట్టుమిట్లాడుతోంది. అప్పటి నుంచి 5,000 మందికి పైగా పౌరులు మరణించారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. అంతర్జాతీయ ఆంక్షల కారణంగా విమానాలు, జెట్ ఇంధన కొరత మధ్య తరచుగా ఆకాశం నుంచి మోర్టార్ తూటాలను జారవిడిచే పారామోటర్ దాడులను సైన్యం ఎక్కువగా ఉపయోగిస్తోంది. ఈ సంవత్సరం ప్రారంభంలో కూడా చాంగ్ యు టౌన్‌షిప్‌లో కూడా ఇలాంటి దాడులు జరిగినట్లుగా అమ్నెస్టీ ఇంటర్నేషనల్ నివేదించింది. ఇక సైన్యం తిరుగుబాటు తర్వాత మొదటిసారిగా డిసెంబర్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి.

# స్వదేశీ టెక్నాలజీకి ఆదరణ

## జోహో మెయిల్‌కు మారిన కేంద్ర మంత్రులు

## ఈ జాబితాలో తాజాగా చేరిన అమిత్ షా

**న్యూఢిల్లీ, అక్టోబర్ 8:** దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న ప్రధాని నరేంద్రమోదీ పిలుపుతో కేంద్రమంత్రులు సిద్ధం అవుతున్నారు. స్వదేశీ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు, డిజిటల్ ఇండియాలో భాగంగా 'జోహో' ప్లాట్‌ఫామ్ వైపు మొగ్గుచూపుతున్నారు. అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ ఆ సంస్థ సేవలు వినియోగిస్తుండగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోహో మెయిల్‌లోకి మారిపోయారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. హాలో.. నేను జోహో మెయిల్‌కు మారాను. నా ఈమెయిల్ చిరునామాలో ఈ మార్పును గమనించండి. నా కొత్త మెయిల్ అడ్రస్ గురించి అమిత్ షా తన పోస్టులో రాసుకొచ్చారు. ఇకనుంచి మెయిల్స్ అన్నీ ఈ కొత్త అడ్రస్‌కే పంపాలని చెప్పారు. భారత్‌పై అమెరికా సుంకాల మోత, జీఎస్టీ సంస్కరణల వేళ ప్రధాని మోదీ 'స్వదేశీ' పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. భారత్ బలమైన దేశంగా ఎదుగుతున్న వేళ.. కొన్ని సవాళ్లు తప్పవు. అటువంటి సమయాల్లో 'ఆత్మనిర్భర్' స్ఫూర్తిని కొనసాగించాలి. ఈ నేపథ్యంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించండి అని ఎన్డీయే ఎంపీలకు సూచించారు. ఈ నేపథ్యంలోనే మంత్రులు జోహో సేవలను వినియోగిస్తున్నారు. జీమెయిల్, మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్‌కు పోటీగా జోహో మెయిల్‌ను తీసుకువచ్చారు. ఇప్పుడు ఈమెయిల్‌లోకి అమిత్ షా మారగా.. మైక్రోసాఫ్ట్ పవర్‌పాయింట్ బదులు జోహోతోనే కేబినెట్ ప్రంజెంటేషన్ తయారు చేసినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. జోహో రూపొందిన మెసేజింగ్ యాప్ 'అర్టై'ని వాడాలంటూ ధర్మేంద్ర ప్రదాన్ ఇంతకుముందు పిలుపునిచ్చారు. ప్రస్తుతం అర్టైకు విశేష ఆదరణ లభిస్తోంది. ఈ యాప్‌ను విపరీతంగా డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. యూజర్ల ప్రైవసీ కోసం త్వరలోనే 'అర్టై'లోనూ ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని జోహో సహ వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు తాజాగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇందులో సమాచార గోప్యతపై పెద్దఎత్తున చర్చ జరుగుతోన్న సమయంలో ఈ స్పందన వచ్చింది.



# రోజూ 10 నిమిషాల పాటు యోగా చేస్తే.. ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా..?



ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ మనం వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. వ్యాయామం వల్ల శారీరకంగానే కాదు, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటాం. అయితే వ్యాయామాలన్నింటిలోనూ యోగా ఎంతగానో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఒకప్పుడు కేవలం మన దేశానికి మాత్రమే పరిమితమైన యోగా ఇప్పుడు ప్రపంచ దేశాలకు విస్తరించింది. పాశ్చాత్యులు సైతం యోగాను రోజూ అనుసరిస్తున్నారు. ఈ క్రమంలోనే రోజూ యోగా చేయడం వల్ల అనేక లాభాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. యోగాలో అనేక ఆసనాలు, క్రియలు ఉంటాయి. అన్నింటినీ కాకపోయినా ఎవరి శరీరానికి తగిన ఆసనాలను వారు రోజూ వేస్తే ఎంతగానో ఫలితం ఉంటుందంటున్నారు. ముఖ్యంగా యోగాను రోజూ కనీసం 10 నిమిషాల పాటు చేసినా అద్భుతమైన లాభాలను పొందవచ్చని వారు చెబుతున్నారు.

**కండరాల ఆరోగ్యానికి..**

రోజూ యోగా చేయడం వల్ల శరీరం సాగే గుణాన్ని పొందుతుంది. ముఖ్యంగా కండరాలు సులభంగా వంగే గుణాన్ని పొందుతాయి. దీంతో శరీర భాగాలను ఎటంటే అటు సులభంగా తిప్పవచ్చు. వృద్ధాప్యంలో శరీర భాగాలు పట్టుకుపోకుండా సులభంగా ఎటంటే అటు కదులుతాయి. నడిచినా, రన్నింగ్ చేసినా కూడా ఎలాంటి ఇబ్బంది ఉండదు. శారీరకంగా దృఢంగా ఉంటారు. యోగా చేయడం వల్ల కండరాల సామర్థ్యం పెరుగుతుంది. బలహీనంగా ఉన్న కండరాలు బలంగా మారుతాయి. చక్కని దేహాకృతి సొంతమవుతుంది. యోగా వల్ల శరీరం సరైన బ్యాలెన్స్‌ను పొందుతుంది. తూలి పడిపోకుండా ఉంటారు. వృద్ధాప్యంలో శరీరాన్ని బ్యాలెన్స్ చేయడం కష్టమవుతుంది. కానీ యోగా చేసేవారికి ఈ సమస్య రాదు. శరీరంలోని ముఖ్యమైన భాగాల్లో ఉండే కండరాలు సైతం దృఢంగా మారుతాయి. దీంతో చక్కని భంగిమ సొంతమవుతుంది. ఆరోగ్యంగా ఉంటారు.

**జీర్ణ వ్యవస్థ పనితీరుకు..**

యోగా చేయడం వల్ల శ్వాస మీద దృష్టి పెడతారు. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. శరీరంలోని భాగాలకు రక్తం సరిగ్గా లభిస్తుంది. పోషకాలు అందుతాయి. దీంతో పోషకాహార లోపం తగ్గుతుంది. శరీర భాగాలకు ఆక్సిజన్ సైతం సరిగ్గా లభిస్తుంది. దీని వల్ల నీరసం, అలసట తగ్గుతాయి. యోగా చేయడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ముఖ్యంగా అజీర్తి తగ్గుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. మలబద్దకం నుంచి బయట పడవచ్చు. యోగా వల్ల మానసిక ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది.

**నొప్పులకు..**

శరీరంలో కొందరికి ఎల్లప్పుడూ తరచూ నొప్పులు ఉంటాయి. అలాంటి వారు రోజూ యోగాను సాధన చేస్తుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. అలాగే ప్రస్తుతం చాలా మంది గంటల తరబడి కూర్చుని పనిచేస్తున్నారు. దీని వల్ల వెన్నెముక సమస్యలు, భుజాలు, మెడ నొప్పి కూడా వస్తున్నాయి. అలాంటి వారు యోగా చేస్తుంటే ఫలితం ఉంటుంది. షుగర్ సమస్య ఉన్నవారు కూడా రోజూ యోగా చేయాలి. దీని వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ఇలా రోజూ యోగాను చేస్తుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే ఆరంభంలో రోజుకు 10 నిమిషాల పాటు చేసినా క్రమంగా సమయాన్ని పెంచుతూ చేస్తుంటే ఇంకా ఎక్కువ ఫలితాన్ని త్వరగా రాబట్టవచ్చు. ఇతర వ్యాయామాలు చేయలేని వారికి యోగా చక్కని ప్రత్యామ్నాయం అని చెప్పవచ్చు.

# మామిడి ఆకులతో ఎన్నో లాభాలు..

మామిడి పండ్లు అంటే అందరికీ ఇష్టమే. వీటిని చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. వేసవి కాలంలోనే ఇవి మనకు అందుబాటులో ఉంటాయి. మామిడి పండ్లను తింటే అనేక పోషకాలు లభిస్తాయి. పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే కేవలం మామిడి పండ్లే కాదు వాటి ఆకులు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. మామిడి పండ్లు కేవలం సీజన్‌లోనే అందుబాటులో ఉంటాయి. కానీ మామిడి ఆకులను మనం ఎప్పుడు కావాలంటే అప్పుడు ఉపయోగించుకోవచ్చు. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగితే అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ ఆకుల్లో అనేక బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పలు వ్యాధులు నయం అయ్యేలా చేస్తాయి. కనుక మామిడి ఆకులను రోజూ ఉపయోగించాలని వారు చెబుతున్నారు.



**షుగర్ ఉన్నవారికి..**

మామిడి ఆకుల్లో మాంగిఫెరిన్, పాలిఫినాల్స్, టెర్పినాయిడ్స్ అనే బయో యాక్టివ్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లుగా కూడా పనిచేస్తాయి. శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గుతాయి. దీంతో ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో ఉండే మాంగిఫెరిన్, ఆంథో సయనైడిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు మెటబాలిజంను పెంచుతాయి. శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.


**మెదడు పనితీరుకు..**

మామిడి ఆకుల్లో ఉండే మాంగిఫెరిన్ అనే సమ్మేళనం కారణంగా ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉండి యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. దీని వల్ల మెదడు ఆక్సీకరణ ఒత్తిడి, వాపులకు గురి కాకుండా ఉంటుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం మామిడి ఆకుల నీళ్లను తాగడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. మామిడి ఆకుల నీళ్లను తాగుతుంటే నాడీ సంబంధ సమస్యలు తగ్గుతాయని, అల్జీమర్స్ వంటి వ్యాధులు రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. అధిక బరువును తగ్గించేందుకు కూడా మామిడి ఆకులు ఎంతగానో పనిచేస్తాయి. ఈ ఆకులతో నీళ్లను తయారు చేసి రోజూ తాగుతుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కణాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు ఈ నీళ్లను రోజూ తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

**గుండె ఆరోగ్యానికి..**

మామిడి ఆకుల్లో హైపోటెన్సివ్ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ ఆకుల నీళ్లను సేవిస్తుంటే బీపీ నియంత్రణలో ఉంటుంది. రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ ఆకుల్లో ఉండే క్వర్సెటిన్, మాంగిఫెరిన్ అనే సమ్మేళనాలు శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. దీని వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. మామిడి ఆకుల నీళ్లను తాగుతుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. దగ్గు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాసనాళాలు, గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం తొలగిపోతుంది. గాలి సరిగ్గా లభిస్తుంది. మామిడి ఆకుల్లో విటమిన్ ఎ, సి అధికంగా ఉంటాయి. కనుక ఈ ఆకులను పేస్ట్‌లా చేసి ముఖం లేదా తలకు పట్టించవచ్చు. దీంతో చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా మామిడి ఆకులు మనకు ఎంతగానో మేలు చేస్తాయి. కనుక ఈ ఆకులు కనిపిస్తే విడిచిపెట్టకుండా ఇంటికి తెచ్చుకుని ఉపయోగించండి.

# జపాన్ ఆరోగ్య రహస్యం..



శతాధిక వృద్ధులు అధికంగా ఉన్న దేశాల్లో జపాన్ ప్రథమ స్థానంలో ఉంటుంది. ఇలా వందేండ్లు పైబడిన వారి సంఖ్య ఏటికేడూ పెరుగుతూ ఉంది. వరుసగా 55వ సంవత్సరమూ ఈ పెరుగుదల నమోదైందని జపాన్ ఆరోగ్యశాఖ ఇటీవల వెల్లడించింది. అయితే ఇలా నిండైన జీవితానికి జపాన్ పాటించే అయిదు పండంటి సూత్రాలను అక్కడి ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో మనమూ తెలుసుకుందాం.

తినే ఆహారాన్ని ఔషధంగా పేర్కొంటారు జపనీయులు. చేపలు, కూరగాయలు, పులియబెట్టిన ఆహారం ఇందులో ప్రధానంగా ఉంటుంది. ప్రాసెస్ చేసిన చక్కెరలకు దాదాపు దూరంగా ఉంటారు. మాంసం మితంగా తింటారట. అక్కడి సంప్రదాయ వంటల్లో సోయాబీన్ ఎక్కువగా వాడతారు. ఇందులో కొవ్వుల శాతం అత్యల్పం. అందువల్ల పురుషులతో పాటు మహిళల్లోనూ ఊబకాయం అరుదు.

శరీరాన్ని చురుగ్గా ఉంచడం అన్నది ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే విషయం. అలాగని జిమ్‌కి వెళ్లడం లేదా కష్టమైన వర్కవుట్లు సాధన చేయడంలాంటివి చేస్తారని కాదు. సహజంగానే నిరంతరం ఏదో ఒక రకంగా శరీరాన్ని కదుపుతూ ఉంటారిక్కడి వారు. కొద్దిపాటి నడక, కూరగాయలు తేవడం, ఇంటి పనులు చేస్తూ ఉండటంలాంటి వాటి వల్ల శరీరం, మెదడు అనుసంధానమై పనిచేస్తూ ఉంటాయి.

# మీ పిల్లలు అన్నింటా ముందుండాలంటే..

## రోజూ ఈ ఆహారాలను ఇవ్వండి..!



ప్రస్తుతం ఏ రంగంలో చూసినా పోటీతత్వం విపరీతంగా పెరిగిపోయింది. అన్ని రంగాల్లోనూ అవకాశాల కోసం చాలా మంది పోటీ పడుతున్నారు. కానీ కేవలం ప్రతిభ ఉన్నవారికే అవకాశాలు వస్తున్నాయి. అయితే ప్రతిభ ఉండాలన్నా, చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నా మెదడు వికసించాలి. చిన్నతనం నుంచే అలా జరిగితే పెద్దయ్యాక కచ్చితంగా ఉన్నత స్థానాలకు చేరుకుంటారు. అయితే పిల్లలకు మెదడు వికసించాలంటే అందుకు వారికి తగిన ఆహారం ఇవ్వాల్సి ఉంటుంది. వారి మెదడు పనితీరును మెరుగు పరచాలంటే పలు ఆహారాలు దోహదం చేస్తాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే ఆహారాలను వారికి ఇస్తుంటే వారి మెదడు అభివృద్ధి చెందుతుంది. యాక్టివ్ గా ఉంటారు. చదువుల్లో రాణిస్తారు. అయితే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అంటే కేవలం చేపల్లోనే కాదు, పలు వృక్ష సంబంధ పదార్థాల్లోనూ ఉంటాయి. వాటిని కూడా పిల్లలకు ఇవ్వవచ్చు. దీంతో వారి ప్రతిభా పాటవాలు పెరిగి చదువుల్లో అందరికన్నా ముందే ఉంటారు. ఇక ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**వాల్ నట్స్, అవిసె గింజలు..**

వాల్ నట్స్ గురించి అందరికీ తెలిసిందే. ఇవి అచ్చం మనిషి మెదడు ఆకారంలో ఉంటాయి. వీటిని బ్రెయిన్ ఫుడ్ అని కూడా పిలుస్తారు. వాల్ నట్స్‌లో ఆల్ఫా లినోలినిక్ యాసిడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్ల జాబితాకు చెందుతుంది. కనుక వాల్ నట్స్‌ను పిల్లలకు రోజూ ఇస్తే వారి మెదడు వికసిస్తుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. పాఠ్యాంశాలను చక్కగా అర్థం చేసుకోగలుగుతారు. అలాగే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే వెజిటేరియన్ ఆహారాల్లో అవిసె గింజలు కూడా ఒకటి. వీటిని కూడా పిల్లలకు రోజూ ఇవ్వవచ్చు. అవిసె గింజలను పొడిగా చేసి చపాతీ పిండిలో కలిపి దాంతో చపాతీలను తయారు చేసి పిల్లలకు పెట్టవచ్చు. స్మూతీలలో కలిపి ఇవ్వవచ్చు. అవిసె గింజలతో లడ్డూలను తయారు చేసి కూడా పిల్లలకు ఇవ్వవచ్చు. వీటి ద్వారా కూడా పిల్లల మెదడు పనితీరు మెరుగు పడుతుంది.

**చియా విత్తనాలు..**

చియా విత్తనాల్లో ఫైబర్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఈ విత్తనాలను రాత్రి పూట నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పిల్లలకు ఇవ్వాలి. నేరుగా తినకపోతే మిల్క్ షేక్స్, పాలు, ఇతర పానీయాల్లో కలిపి ఇవ్వవచ్చు. చియా విత్తనాల్లో ఉండే పోషకాలు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. దీంతో వారు చదువుల్లో రాణిస్తారు. మార్కెట్‌లో మనకు హెంప్ విత్తనాలు కూడా లభిస్తాయి. వీటిని కూడా పిల్లలకు ఇవ్వవచ్చు. ఈ విత్తనాల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అందువల్ల వీటిని ఇస్తే పిల్లల తెలివి తేటలు పెరుగుతాయి. సలాడ్స్, తృణ ధాన్యాలు, బ్రేక్ ఫాస్ట్, ఎనర్జీ బార్స్ వంటి వాటిపై ఈ విత్తనాలను చల్లి ఇవ్వవచ్చు. దీంతో పిల్లల ఆరోగ్యం మెరుగు పడుతుంది.

**సోయా ఆహారాలు..**

ఆల్గే నుంచి తయారు చేసే ఆల్గాల్ ఆయిల్ అనే నూనెను కూడా పిల్లలకు ఇవ్వవచ్చు. ఇది పూర్తిగా శాకాహారం. ఇందులో డీహెచ్ఏ ఉంటుంది. ఇది కూడా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్ల జాబితాకు చెందుతుంది. ఇది మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. పిల్లలకు ఈ నూనెను ఇవ్వడం వల్ల వారి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. చదువుల్లో యాక్టివ్‌గా ఉంటారు. సోయా టోఫు, సోయా పాలలోనూ ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. అలాగే ప్రోటీన్లు కూడా లభిస్తాయి. వీటిని పిల్లలకు తరచూ ఇస్తున్నా కూడా వారి మెదడు వికసిస్తుంది. తెలివితేటలు పెరుగుతాయి. చదువుల్లో రాణిస్తారు. పిల్లల ఆరోగ్యానికి గుమ్మడికాయ విత్తనాలు కూడా పనిచేస్తాయి. వీటిల్లోనూ ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. అలాగే జింక్, మెగ్నిషియం కూడా అధికంగా లభిస్తాయి. గుమ్మడికాయ విత్తనాలను పిల్లలకు ఇవ్వడం వల్ల నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు పనితీరు మెరుగు పడుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగి చదువుల్లో యాక్టివ్‌గా ఉంటారు. ఇలా ఆయా ఆహారాలను పిల్లలకు ఇస్తుంటే వారిలో తెలివితేటలు పెరిగి అన్నింట్లోనూ ముందుంటారు. పెద్దయ్యాక ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు.

# జడేజా, సిరాజ్ అత్యుత్తమ ర్యాంకులు

## అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టెస్టు ర్యాంకింగ్స్ రిలీజ్

టీమ్ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా, పేసర్ మహ్మద్ సిరాజ్ క్రికెట్ రాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ పొజిషన్ సాధించారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా రిలీజ్ చేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో జడేజా, సిరాజ్ అత్యుత్తమ ర్యాంకులు సంపాదించారు. జడేజా రీసెంట్‌గా వెస్టిండీస్‌పై తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో అదరగొట్టాడు. ఈ ఇన్నింగ్స్‌లో జడ్డూ 104 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఫలితంగా తాజా ర్యాంకింగ్స్‌లో ఆరు స్థానాలు ఎగబాకి కెరీర్‌లో ఆల్‌టైమ్ బెస్ట్ పొజిషన్‌కు చేరుకున్నాడు. ప్రస్తుతం జడ్డూ 644 రేటింగ్స్‌తో 25వ స్థానంలో కొనసాగుతున్నాడు. జడేజాకు టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఇదే అత్యుత్తమ ర్యాంక్. మరోవైపు, కొంతకాలంగా టెస్టుల్లో నిలకడగా రాణిస్తున్న సిరాజ్ విండీస్‌తో తొలి మ్యాచ్‌లోనూ రెండు ఇన్నింగ్స్‌ల్లో 7 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. దీంతో సిరాజ్ మూడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. అతడు ప్రస్తుతం 718 రేటింగ్స్‌తో 12వ స్థానానికి చేరుకున్నాడు. కాగా, సిరీజ్ కెరీర్‌లో ఇదే అత్యుత్తమ పొజిషన్ కావడం విశేషం. కాగా, బ్యాటింగ్





విభాగంలో ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ టాప్‌లో ఉన్నాడు. ఆ తర్వాత పొజిషన్‌లో కూడా ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ కొనసాగుతున్నాడు. టీమ్ఇండియా బ్యాటర్ యశస్వీ జైస్వాల్ తాజా ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు దిగజారాడు. ప్రస్తుతం అతడు 7వ (779 రేటింగ్స్) స్థానంలో ఉండగా, రిషభ్ పంత్ (761 రేటింగ్స్) ఎనిమిదో ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. టీమ్ఇండియా టెస్టు కెప్టెన్ శుభమన్ గిల్ ప్రస్తుతం 722 రేటింగ్స్‌తో 13వ స్థానంలో ఉన్నాడు. ఇక బౌలింగ్ విభాగంలో టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్‌లోనే కొనసాగుతున్నాడు. అతడు 885 రేటింగ్స్?తో అగ్రస్థానంలో ఉండగా, కగిసో రబాడ 851 రేటింగ్స్‌తో రెండో ప్లేస్‌లో ఉన్నాడు. టీమ్ఇండియా నుంచి టాప్ 10 లో బుమ్రా తప్పా ఇంకో బౌలర్ లేడు. టాప్ 20లో బుమ్రా సహా సిరాజ్ (12), రవీంద్ర జడేజా (669 రేటింగ్స్) 17వ స్థానంలో ఉన్నాడు. ఆల్‌రౌండర్ల విభాగంలో రవీంద్ర జడేజానే టాప్‌లో కొనసాగుతున్నాడు. జడ్డూ 430 రేటింగ్స్‌తో అగ్రస్థానంలో ఉన్నాడు. బంగ్లాదేశ్ ప్లేయర్ మెహెదీ హసన్ మిరాజ్ 305 రేటింగ్స్‌తో రెండో ప్లేస్‌లో ఉన్నాడు. స్పిన్నర్ వాషింగ్టర్ సుందర్ మాత్రం నాలుగు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. అతడు 205 రేటింగ్స్‌తో ప్రస్తుతం 11వ స్థానంలో కొనసాగుతున్నాడు. సుందర్ తప్పా ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో పెద్దగా మార్పులు లేవు.

# నా దేశం కోసం ఆడటం నాకు చాలా గర్వంగా ఉంది

## నేను జట్టు కోసం ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేస్తా

## టీమిండియా క్రికెటర్ సంజు శాంసన్ వెల్లడి

భారత స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్ మాన్ సంజు సామ్సన్ టీ20 ఫార్మాట్‌లో ఓపెనింగ్ బ్యాట్స్ మాన్ గా అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. మరీ ముఖ్యంగా ఐపీఎల్ వంటి మ్యాచ్‌లలో అతడి పేరు మారుమోగిపోయింది. అతడు టీ20 ఫార్మాట్‌లో నిలకడైన ఓపెనర్‌గా ఆడుతూ పరుగులు సాధించాడు. అయినప్పటికీ ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అతని బ్యాటింగ్ ఆర్డర్‌ను ఛేంజ్ చేశారు. దీంతో ఇటీవల జరిగిన ఆసియా కప్ 2025 లో సామ్సన్ 5వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగాడు. ఇప్పుడు సంజు తన బ్యాటింగ్ ఆర్డర్ గురించి ఆశ్చర్యకరమైన ప్రకటన చేశాడు. అతడి ప్రకటన అందరినీ షాక్ కు గురిచేసింది. భారత్ త్వరలో ఆస్ట్రేలియాతో వండే, టీ20 సిరీస్‌లు ఆడబోతుంది. ఇందులో భాగంగా ఓపెనర్ శుభ్‌మాన్ గిల్ టీ20 జట్టులోకి తిరిగి రావడంతో.. సంజు సామ్సన్ బ్యాటింగ్ స్థానాన్ని మార్చారు. మరోవైపు అభిషేక్ శర్మ స్థానం ఇప్పటికే ఖాయంగా అనిపించింది. ఇక ఇటీవల ఆసియా కప్ 2025 సమయంలో సంజు 5వ స్థానంలో బ్యాటింగ్ చేశాడు. ఈ సందర్భంగా సంజు తాజాగా సీట్ అవార్డుల కార్యక్రమంలో తన బ్యాటింగ్ ఆర్డర్ గురించి మాట్లాడాడు. సామ్సన్ ఇలా అన్నాడు.. “నా దేశం కోసం ఆడటం నాకు చాలా గర్వంగా ఉంది. వారు నన్ను 9వ స్థానంలో బ్యాటింగ్ చేయమని అడిగినా నేను జట్టు కోసం అలా చేస్తాను.” అని చెప్పుకొచ్చాడు. దీంతో అతడి ప్రకటన అందరినీ షాక్‌కు గురి చేసింది. ఇంకా అతడు మాట్లాడుతూ.. రోహిత్ శర్మకు కృతజ్ఞతలు తెలిపాడు. సంజు సామ్సన్‌తో పాటు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, కొత్త వన్డే వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కూడా అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్నారు. 2024 ప్రపంచ కప్ విజయం గురించి అడిగినప్పుడు సంజు మాట్లాడుతూ.. “విజయానికి ఫార్ములాను కనుగొనడానికి 16 సంవత్సరాలు పట్టింది. రోహిత్ భాయ్ కి ధన్యవాదాలు.” అని తెలిపాడు. ఇదిలా ఉంటే ఆసియా కప్ 2025లో సంజు సామ్సన్ కీలకమైన ఇన్నింగ్స్ ఆడాడు. కష్ట సమయాల్లో మరీ ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో తిలక్ వర్మకు మంచి భాగస్వామ్యాన్ని ఇచ్చాడు. సంజు ఇప్పుడు ఆస్ట్రేలియాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఆడబోతున్నాడు. వెస్టిండీస్, బార్బడోస్ వేదికగా 2024 టీ20 వరల్డ్?కప్ ఫైనల్?లో సౌతాఫ్రికాపై భారత చిరస్మరణీయ విజయం సాధించి ఛాంపియన్?గా నిలిచిన ఆ సందర్భాన్ని టీమ్ఇండియా ప్రతీ అభిమాని గుర్తుపెట్టుకుంటాడు. ఆ టోర్నీలో రోహిత్ శర్మ సారథ్యంలో టీమ్ఇండియా ఒక్క ఓటమి లేకుండా ఛాంపియన్?గా నిలిచింది. ఈ క్రమంలో శాంసన్




అప్పటి కెప్టెన్ రోహిత్?పై ప్రశంసలు కురిపించాడు. అతడు జట్టును నడిపించిన విధానం అద్భుతంగా ఉందని కొనియాయాడు. అతడి గేమ్ అప్రోచింగ్, ప్లేయర్లపై ఉంచుకున్న నమ్మకమే జట్టును ఏకం చేశాయని అన్నాడు. “సక్సెస్ ఫార్ములా తెలుసుకోవడానికి 16 ఏళ్లు పట్టింది. ఈ క్రెడిట్ రోహిత్ భాయ్?దే. థాంక్స్ రోహిత్ భాయ్” అని వరల్డ్?కప్ విజయాన్ని ఉద్దేశించి హిట్?మ్యాన్?పై శాంసన్ ప్రశంసలు కురిపించాడు. దీంతో అక్కడున్న వాళ్ల చప్పట్లతో ఆడిటోరియం మార్మోగిపోయింది. 2007లో టీ20 వరల్డ్?కప్? విజేతగా నిలిచిన టీమ్ఇండియా ఆ తర్వాత పలుమార్లు సెమీ ఫైనల్, ఫైనల్ వరకు వచ్చినా టైటిల్ నెగ్గలేకపోయింది. గతేడాది రోహిత్ కెప్టెన్సీలో సమష్టిగా రాణించిన జట్టు విశ్వవిజేతగా నిలిచింది. టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం జీవితంలో వచ్చిన గొప్ప అవకాశం అని శాంసన్ అన్నాడు. భారత్ జెర్సీ ధరించిన ప్రతిసారీ గర్వంగా ఫీల్ అవుతానని చెప్పాడు. అలాగే అంతర్జాతీయ క్రికెట్?లో అరంగేట్రం చేసి పదేళ్లు అవుతున్నా, 40 మ్యాచ్?ల్లోనే ఆడానంటూ సరదాగా మాట్లాడాడు. “ఇంటర్నేషనల్ క్రికెట్?లో రీసెంట్?గా 10ఏళ్లు పూర్తి చేసుకున్నా. కానీ 40 మ్యాచ్?ల్లోనే ఆడాను కావొచ్చు. అయితే ఈ నెంబర్లు ముఖ్యం కాదు. కానీ సవాళ్లను అధిగమించి ఇప్పుడు ఈ స్థాయికి వచ్చినందుకు గర్వపడుతున్నా” అని శాంసన్ పేర్కొన్నాడు.

# 2027 వరల్డ్ కప్ ఆడటమే నా లక్ష్యం

## హిట్ మ్యాన్ రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు

ఆస్ట్రేలియా వన్డే సీరీస్ కు ఫిట్ నెస్ నిరూపించుకున్నాడు రోహిత్ శర్మ. కఠినమైన టెస్ట్ ను పాస్ అయ్యాడు. దానికి ముందు కూడా సీనియర్ క్రికెటర్లు ఇద్దరూ భారత జట్టులో ఉంటారా లేదా అనుమానాలు చెలరేగాయి. అయితే ఏ సందర్భంలోనూ రోహిత్ శర్మ స్పందించాలేదు. ఆస్ట్రేలియా టూర్ కు వన్డే జట్టును ప్రకటించిన తర్వాత కూడా హిట్ మ్యాన్ ఏమీ మాట్లాడలేదు. కానీ నిన్న జరిగిన సియట్ అవార్డు ల ఫంక్షన్ లో రోహిత్ శర్మ మొట్టమొదటి సారిగా ఈ విషయంపై స్పందించాడు. తనకు అన్నింటి కంటే క్రికెట్ ఆడడం ముఖ్యమని చెప్పాడు. వచ్చే వన్డే వరల్డ్ కప్ వరకు జట్టులో కొనసాగడమే లక్ష్యమని మరోసారి గట్టిగా తెలిపాడు. సీనియర్ క్రికెటర్ గా జట్టుతో కలిపి మంచి ఫలితాలను అందించడంపైనే దుబుష్టి పెడతానని అన్నాడు. ఆస్ట్రేలియా జట్టుతో ఢీకొనడాన్ని తానెప్పుడూ ఆస్వాదిస్తానని రోహిత్ చెప్పుకొచ్చాడు. ఆ జట్టుతో క్రికెట్ ఆడడం సవాల్ తో కూడుకున్నది..అక్కడ ప్రజలు కూడా ఆటను ఇష్టపడతారు. టీమ్ ఇండియా, ఆస్ట్రేలియాల మ్యాచ్ జరుగుతుందంటే…అది వేరే లెవల్ ఉంటుంది ఎప్పుడూ. కాబట్టి తమ జట్టు ఏం చేయాలో, తాను ఎలా ఆడాలో ప్రణాళికలు వేసుకుంటున్నానని రోహిత్ చెప్పాడు. కెప్టెన్సీ అనేది తనకు అంత ఇంపార్టెంట్ కాదని ఇండైరెక్ట్ గా తెలిపాడు. టెస్ట్, టీ20 లకు గుడ్ బై చెప్పినా వన్డేల్లో కొనసాగి..తదుపరి వరల్డ్ కప్ ను కొట్టడమే లక్ష్యమని మరోసారి చాలా బలంగా తెలిపాడు హిట్ మ్యాన్. మరోవైపు రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించడంపై బీసీసీఐ కూడా క్లారిటీ ఇచ్చింది. అన్ని ఫార్మాట్లలోనూ ఒకడే కెప్టెన్ ఉండాలన్న ఉద్దేశంతోనే శుభ్ మన్ గిల్ ను కెప్టెన్ గా ఉంచామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్




అన్నారు. దాంతో పాటూ 2027 వరల్డ్ కప్ ను దృష్టిలో ఉంచుకుని కూడా తాము గిల్ కు అవకాశం ఇచ్చామని చెప్పారు. ఇప్పటి నుంచి అతను కెప్టెన్సీ చేస్తే అప్పటికీ అనుభవం వస్తుందని తెలిపారు. వరల్డ్ కప్ ఆడడానికి రెండు ఏళ్ళు ఉన్నట్టు కనిపిస్తున్నా మధ్యలో భారత జట్టు వన్డేలు ఆడేది ఎక్కువగా లేదని అగార్కర్ స్పష్టం చేశారు. మూడు ఫార్మాట్లకు ముగ్గురు వేర్వేరు కెప్టెన్లను కలిగి ఉంటే చాలా కష్టం. సెలెక్టర్ల పరంగానే కాదు.. కోచ్‌కి కూడా ఇదికష్టమేనని వివరించారు. ముగ్గురు వేర్వేరు వ్యక్తులతో ప్రణాళికలు వేయడం ఎప్పుడూ సులభం కాదని అజిత్ అగార్కర్ తెలిపారు.

# కమిన్స్, హెడ్ రూ.58 కోట్ల డీల్ తిరస్కరణ

ప్రపంచ క్రికెట్‌లో దేశాల సరిహద్దులు చెరిపేసి అందరినీ ఒకతాటిపైకి తీసుకువచ్చిన టోర్నీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్). క్రికెట్ ప్రియులను ఉర్రూతలూగించే ఐపీఎల్‌లో పూటకో పరిణామం చోటుచేసుకుంటోంది. ఏడాదికోసారి జరిగే ఐపీఎల్‌లో మార్పులు చేర్పులు జరుగుతుంటాయి. తాజాగా ఆస్ట్రేలియా దిగ్గజాలు ట్రావిస్ హెడ్, పాట్ కమిన్స్‌కు ఓ భారీ డీల్ వచ్చిందని తెలుస్తోంది. అయితే ఆ డీల్‌ను నిర్ద్వందంగా తిరస్కరించినట్లు వార్తలు వస్తున్నాయి. ఐపీఎల్‌లో ఓ ఫ్రాంచైజీ ఆ డీల్ ఇచ్చినట్లు.. అయితే ఆ డీల్‌ను తిరస్కరించడం సంచలనం రేపుతోంది. ఆ డీల్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ సహ యజమాని కావ్య మారన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకుందాం. ఆస్ట్రేలియా స్టార్ ఆటగాళ్లు ట్రావిస్ హెడ్, పాట్ కమిన్స్ దేశానికి అద్భుతంగా సేవలు అందిస్తూనే అక్కడి లీగ్ మ్యాచ్‌లు కూడా ఆడుతున్నారు. వాటితోపాటు మన దేశానికి చెందిన ఐపీఎల్‌లో చెరగని ముద్ర వేస్తున్నారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు వారిద్దరూ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కమిన్స్ కెప్టెన్‌గా ట్రావిస్ హెడ్ బ్యాట్స్‌మన్‌గా అదరగొడుతున్నారు. అయితే పూర్తిగా తమకే సమయం కేటాయించాలని.. ఇతర లీగ్ మ్యాచ్‌లు ఆడరాదని ఐపీఎల్‌కు చెందిన ఓ ఫ్రాంచైజ్ డీల్ ఇచ్చిందని వార్తలు వస్తున్నాయి. ప్రపంచకప్, టెస్టు చాంపియన్ విజేతలు హెడ్, కమిన్స్ అమెరికాకు చెందిన లీగ్ క్రికెట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. హెడ్ వాషింగ్టన్ ఫ్రీడమ్, కమిన్స్ సాన్‌ఫ్రాన్సిస్కో యూనికర్న్ తరఫున ఆడుతున్నాడు. దీంతోపాటు ఆస్ట్రేలియాకు చెందిన బిగ్ బాష్ లీగ్‌కు వారిద్దరూ ఆడుతున్నారు. వీటితోపాటు ఐపీఎల్‌కు కూడా హెడ్, కమిన్స్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.






ఎస్ఏ20, ఐఎల్‌టీ20 వంటి లీగ్‌లలో ఆడుతున్నారు. అటు ఆస్ట్రేలియా దేశానికి ఆడుతూ.. ఇటు ఇతర లీగ్ మ్యాచ్‌లు ఆడుతుండడంతో హెడ్, కమిన్స్‌పై ఒత్తిడి పెరుగుతోందని ఐపీఎల్‌లోని ఓ ఫ్రాంచైజీ భావించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వారిద్దరినీ ఇతర లీగ్ మ్యాచ్‌ల నుంచి వైదొలగాలని కోరుతూ ఓ డీల్ ఇచ్చినట్లు సమాచారం. హెడ్, కమిన్స్‌కు ఐపీఎల్‌లోని ఓ ఫ్రాంచైజీ రూ.58 కోట్ల భారీ డీల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఇతర లీగ్‌ల నుంచి వైదొలిగి పూర్తిగా తమ సొంత దేశం ఆస్ట్రేలియాతోపాటు ఐపీఎల్‌కు సమయం కేటాయించాలని ప్రతిపాదించినట్లు చర్చ జరుగుతోంది. అయితే ఈ డీల్‌ను ట్రావిస్ హెడ్, పాట్ కమిన్స్ తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఇంత భారీ డీల్‌ను తిరస్కరించి వారు అన్నింట్లో ఆడేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అయితే ఆ డీల్ ఇచ్చింది కావ్య మారన్ అని తెలుస్తోంది. కావ్య మారన్‌కే వారు షాకిచినట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఐపీఎల్‌లో ట్రోఫీ గెలవడానికి సదరు ఐపీఎల్ ఫ్రాంచైజీ వారిద్దరికీ ఆ డీల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. మరి వాస్తవమేమిటనేది ఎప్పుడో అప్పుడో బయటకు రానుంది.

# అమన్ సెహ్రావత్‌పై సస్పెన్షన్ వేటు

పారిస్ ఒలింపిక్స్ మెడల్ విన్నర్, భారత స్టార్ అథ్లెట్? అమన్ సెహ్రావత్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. అతడిపై ఏడాది సస్పెన్షన్ వేటు పడింది. భారత రెజ్లింగ్ సమాఖ్య అతడిపై ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేసింది. ఈ మేరకు అధ్యక్షుడు సంజయ్ సింగ్ ఈ నిర్ణయాన్ని ధ్రువీకరించారు. అయితే అమన్ సెహ్రావత్ బరువు నియంత్రణ, ఫిట్‌నెస్ అంశాల్లో సమాఖ్య నిబంధనలు ఉల్లఘించినట్లు తెలుస్తోంది. అతడు సెప్టెంబర్‌లో క్రొయేషియాలోని జాగ్రెబ్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లోనే 57 కిలోల విభాగం నుంచి అనర్హుడిగా ప్రకటించారు. అనంతరం సెహ్రావత్-సహా అతని కోచింగ్ సిబ్బందికి సమాఖ్య హెచ్చరిక జారీ చేసింది. నిబంధనల ఉల్లంఘించినందుకు వివరణ కోరింది. అయితే అమన్ ఇచ్చిన వివరణ పట్ల సమాఖ్య సంతృప్తి చెందలేదు. దీంతో అతడిపై వేటు పడింది. అమన్ నిషేధాన్ని రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సంజయ్ సింగ్ ధ్రువీకరించారు. “బరువు సంబంధిత నియమాలను ఉల్లంఘించినందుకు ఒలింపిక్ పతక విజేత అమన్ సెహ్రావత్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు భారత రెజ్లింగ్ సమాఖ్య ప్రకటించింది. సెప్టెంబర్ 23 నుంచే ఈ సస్పెన్షన్ అమలులోకి వచ్చింది. అతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎటువంటి




రెజ్లింగ్ కార్యకలాపాల్లో పాల్గొనకుండా నిషేధించాం” అని సంజయ్ అన్నారు. సెప్టెంబర్ 14న జరగాల్సిన మ్యాచ్‌కు 18 రోజుల ముందు సెహ్రావత్ క్రొయేషియాలోని పోరెక్‌లో జరిగిన సన్నాహక శిబిరంలో చేరాడట. తగినం సమయం ఉన్నప్పటికీ అతడు నిబంధనల ప్రకారం బరువు, ఫిట్‌నెస్‌ను కంట్రోల్?లో ఉంచుకోలేదని తెలిసింది. సెహ్రావత్‌పై నిషేధం సెప్టెంబర్ 23నే అమల్లోకి వచ్చింది. ఇది సెప్టెంబర్ 2026 వరకు కొనసాగుతుంది. ఈ ఒక సంవత్సరం నిషేధం సెహ్రావత్ కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా 2026 ఆసియా క్రీడల కోసం ప్రాక్టీస్ చేసే అవకాశాన్ని కోల్పోతాడు. 2026 సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 03 వరకు రెజ్లింగ్ పోటీలు ఉండనున్నాయి. %ఔఖీ×% సస్పెన్షన్ ఎత్తివేయకుంటే, అతడికి ఆసియా క్రీడల్లో పాల్గొనడం దాదాపు కష్టమే! గతేడాది పారిస్ ఒలిపింక్స్ పోటీల సందర్భంగా కూడా అమన్ పోటీకి ముందు ఉండాల్సిన దానికంటే ఎక్కువ బరువు ఉన్నాడు. కాంస్యం పోరులో 57కేజీల ఫ్రీస్టైల్ ఈవెంట్?కు ముందు అమన్ 61.5 కేజీలు ఉన్నాడు. అమన్ బరువుపై శ్రద్ధ తీసుకున్నాడు. పోటీ సమయానికి 57 కేజీలకు తగ్గడానికి కఠినంగా శ్రమించాడు. కేవలం 10 గంటల వ్యవధిలోనే ఏకంగా 4.6 కేజీలు తగ్గాడు. ఇందు కోసం అతడి కోచింగ్ బృందం తీవ్రంగా కష్టపడింది. ఏడాది కాలంలోనే రెజ్లర్లకు క్రమశిక్షణా ఉల్లంఘన జరగడం ఇది మూడోసారి. గతేడాది పారిస్ ఒలిపింక్స్? నుంచి ఫిట్‌నెస్ కారణాల వల్ల వినేశ్ ఫొగాట్?పై, 2025 ప్రపంచ అండర్- 20 ఛాంపియన్‌షిప్ నుంచి నేహా సంగ్వాన్?పై అనర్హత వేటు పడ్డాయి. ఈ రెండు సంఘటనలపై తీవ్ర వివాదం జరిగింది.




# ఓటిటిలోకి వార్-2 ఎంటర్

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ నటుడు ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం వార్. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటించగా.. అనిల్ కపూర్, అశుతోష్ రాణా, అలియాభట్, బాబీ దేవోల్, శర్వారీ వాఘ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించగా.. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించాడు. ఈ చిత్రం ఇండెపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 9 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ రా ఏజెన్సీలో ప్రముఖుడైన ఏజెంట్ కబీర్(హృతిక్) కిరాయి హంతకుడిగా మారి హత్యలు చేస్తుంటాడు. ఇదిలావుంటే.. చైనా, రష్యా, శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ దేశాలన్నీ ఒక కోటరీగా మారి, 'కలి' పేరుతో ఇండియా పతానానికి ఎలాన్ చేస్తాయి. ఈ మిషన్‌ని కబీర్‌కు అప్పజెబుతాయి. కబీర్‌ను అడ్డుకునేందుకు విక్రమ్ చలపతి (జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. అసలు కబీర్‌కీ, విక్రమ్‌కు మధ్య ఉన్న బంధం ఏంటి? 'కలి' వల్ల భారత ప్రధానికి పొంచివున్న ముప్పును వీరిద్దరూ ఎలా ఆపారు? ఈ మిషన్‌లో వింగ్ కమాండర్ కావ్య లూత్ర(కియారా అద్వానీ) పాత్ర ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.



# మళ్లీ అవకాశాలు పట్టుకుంటున్న పూజా

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ భామల్లో టాప్‌లో ఉంటుంది పూజాహెగ్డే. తమిళం, హిందీ, తెలుగు భాషల్లో టాప్ స్టార్లతో కలిసి నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఈ పొడుగు కాళ్ల సుందరికి తెలుగులో హిట్ పడక చాలా కాలమే అవుతుంది. తెలుగులో కూడా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. ఈ లీడింగ్ హీరో రవి నెలకుడిటి దర్శకత్వంలో ఓ తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో జెట్ స్పీడ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఈ సినిమాతో లాంగ్ గ్యాప్ తర్వాత పూజా హెగ్డే మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా కథనాల ప్రకారం ఈ సినిమా కోసం పూజా హెగ్డే ఏకంగా రూ. 3 కోట్లు పారితోషికం తీసుకుంటుందని టాక్. అయితే రెమ్యునరేషన్ భారీగా డిమాండ్ చేస్తున్న కారణంగా పూజాహెగ్డే తెలుగు సినిమాలకు దూరమైందని కొన్ని రోజుల క్రితం వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ దుల్కర్ సల్మాన్ టీంకు ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో పూజా హెగ్డేను తమ టీంలోకి తీసుకుందట. ఇక ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ తెలుగులో దుల్కర్ సల్మాన్ సినిమాతో మళ్లీ ఫాంలోకి రావాలని చూస్తున్నట్టు అర్థమవుతుంది. ఇటీవలే రజినీకాంత్ నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది పూజా హెగ్డే. ఈ పాటలో అందాలు ఆరబోస్తూ కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. కూలీ సాంగ్ భారీ హిట్ అయింది. ఇక దుల్కర్ సల్మాన్ సినిమా బ్లాక్ బస్టర్ అయితే పూజాహెగ్డేకు తెలుగులో మళ్లీ మంచి రోజులు వచ్చినట్టేనని చెప్పొచ్చు.




# మాస్ జాతర నుంచి మరో పాట

## ఓటేటోలే పాటపై విమర్శలను తిప్పికొట్టిన రవితేజ

రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా కొత్త దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో 'హుడియో హుడియో' పాటను విడుదల చేయనున్నారు. చిట్టి చిలకా.. చిన్న మొలకా..అంటూ సాగే లిరిక్స్‌ను దేవ్ రాయగా అబ్దుల్ వహాబ్, భీమ్స్ సిసిరోలియో ఆలపించారు. ఇటీవల ఇందులోని 'ఓలే ఓలే' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పాట లిరిక్స్‌లో అసభ్య పదాలు ఉన్నాయిని విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రవితేజ, దర్శకుడు ఈ విమర్శలపై స్పందించారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలను పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టుకున్నట్లు అనిపిస్తుంది కానీ, వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారని దర్శకుడు భాను అన్నారు. విమర్శలు చేసేవారు కేవలం పాటలోని కొన్ని పదాలను మాత్రమే చూస్తున్నారు. తర్వాత వచ్చే సరదా సంభాషణలను చూడడం లేదు. సినిమా చూశాక ఈ పాట వెనక ఉన్న అసలు కథ మీకు అర్థమవుతుంది. ప్రేక్షకులకు అందరికీ ఈ పాట నచ్చుతుంది. అయినా ఇప్పుడు ఇంగ్లీష్‌లో కొన్ని పదాలు సాధారణం అయిపోయాయి. వాటిని తెలుగులో చెప్పినప్పుడే కొందరికి సమస్య వస్తుందని రవితేజ చెప్పారు. ఇక ఈ పాట సినిమాలో సన్నివేశానికి సరిగ్గా సరిపోతుందని శ్రీలీల అన్నారు.

# లోక సినిమాతో హిట్ సాధించిన కళ్యాణి

లోక సినిమాతో రూటు మార్చేసింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలువడమే కాదు.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. అత్యధిక గ్రాస్ సాధించిన సౌతిండియన్ ఫీ మేల్ సెంట్రిక్ మూవీగా నిలిచింది. మాలీవుడ్ లో గత రికార్డులు బీట్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కళ్యాణి ప్రియదర్శన్ మళ్లీ గ్లామరస్ అవతార్‌లోకి మారిపోయింది. ఎవరూ ఊహించని విధంగా సూపర్ గ్లామర్ రోల్‌లో దర్శనిమిచ్చింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ భామ కమర్షియల్ సినిమా హీరోయిన్‌గా ట్రాన్స్‌ఫార్మేషన్ అయిన తీరుకు షాక్ అవుతున్న ఫాలోవర్లు, నెటిజన్లు.. ఈ సాంగ్‌లో వేసిన స్టెప్పులకు ఫిదా అవుతున్నారు.గ్లామరస్ పాత్ర గురించి కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ.. ఓ యాక్టర్‌గా నేను ఇదివరకెన్నడూ చేయని పాత్రలను చేయాలని నాకు నేను చాలెంజింగ్‌గా తీసుకుంటా. ఈ పాటలో అలాంటి కొన్ని మూమెంట్స్ ఉన్నాయి. నా డైరెక్టర్ భువనేశ్ ఈ విషయం గురించి నాకు చెప్పినప్పుడు.. అతడు ఉనితి కథకు చాలా ముఖ్యమైన అందమైన కమర్షియల్ మ్యూజికల్ పీస్‌ను అద్భుతంగా ఎలా తీశాడోనని అనిపించింది. దీనివెనుకున్న కారణాలు చాలా శక్తివంతమైనవి. ఏదైనా కొత్తగా చేయాలని.. చాలా బాగా కష్టపడటం జరిగింది. మీరంతా ఈ పాటను ఇష్టపడతారని ఆశిస్తున్నానని చెప్పకొచ్చింది.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463